# పసుపుమయమైన ఖమ్మం



**- నేడు బాబు బహిరంగ సభ**

ఖమ్మం, ప్రభాతవార్త

పార్టీకి పూర్వ వైభవమే లక్ష్యంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ తరుపున అభ్యర్థులను బరిలో దించడంతో పాటు తెలంగాణలో ఇప్పటికే తమకున్న సత్తాను తెలియజేసేందుకు గాను ఆయన ఖమ్మం గుమ్మంలో తొలి సభ నిర్వహించబోతున్నారు. ఇందుకోసం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగే బహిరంగ సభ కోసం తెలుగు తమ్ముళ్లు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. బహిరంగ సభ సందర్భంగా టీడీపీ శ్రేణులు భారీగా తోరణాలు, జెండాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటంతో ఖమ్మం నగరం 2లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 21, డిసెంబర్ 2022 | 16 పేజీలు

# ఇదో సామంత రాజ్యం

**ఖమ్మం రూరల్‌లో పట్టుదప్పిన పాలన**

- కాలువలు కబ్జా అయినా కళ్ళు తెరవరు
- చెరువు శిఖం భూములకు ఎన్‌ఓసీలు
- నకిలీ డాక్యుమెంట్లతో వేల సంఖ్యలో రిజిస్ట్రేషన్‌లు
- గ్రీన్‌బెల్ట్ వ్యవహారంలో ప్రముఖులకు మినహాయింపు
- అక్రమాలకు కేరాఫ్‌గా మండల పరిషత్ కార్యాలయం



2 లో..

ఖమ్మం నగరానికి కూత వేటు దూరంలో ఉన్న ఖమ్మం రూరల్ మండలం సామంత రాజ్యాన్ని తలపిస్తోంది. కొన్ని శాఖల అధికారులే ప్రభువులుగా చెరువు శిఖం భూములను పప్పు, బెల్లాల్లా ఎన్‌ఓసిలు ఇచ్చి మరి పంచేస్తున్నా.. పంట కాలువలు కళ్ళ ముందే కబ్జా అవుతున్నా.. ఫోర్జరీ డాక్యుమెంట్లకు ఏదులాపురం గ్రామ పంచాయతీ వేదికగా మారినా అధికారులు మాత్రం తమకిది మామూలే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కుప్పలు తెప్పలుగా పుట్టుకొస్తున్న నకిలీ డాక్యుమెంట్లతో వేలకొద్ది రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నా..వేలాది మంది కొనుగోలుదారుల భవితవ్యం ఆందోళనకరంగా మారినా మండల పరిషత్ అధికారులు మౌనం వీడటం లేదు. గ్రీన్‌బెల్ట్ స్థలాల సేకరణలో కలెక్టర్ ఇచ్చిన అవకాశాలను దుర్వినియోగం చేస్తూ కొందరు ప్రముఖులకు మినహాయింపు లివ్వడం కూడా ఇక్కడ పరిపాటిగా మారింది. మొత్తంగా మా రాజ్యం.. మా ఇష్టం అన్న రీతిలో మండల పరిషత్‌లోని ప్రధాన శాఖల అధికారులు వ్యవహరిస్తున్న తీరు సామంత రాజ్యాన్ని తలపిస్తోంది.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం






## దిగు దిగు దిగు నాగా..

కార్యదర్శి నాగరాజుకు ఉన్నతాధికారుల పిలుపు

## లోకాయుక్తకు ఫిర్యాదు

వైఎస్ షర్మిలకు అమ్మిన భూమితో పాటు నకిలీ డాక్యుమెంట్లపై వేరువేరు ఫిర్యాదులు

## ఇదిగో ఆధారాలు..

ప్రభాతవార్తకు చిక్కిన నకిలీ డాక్యుమెంట్లు

## విలేకరులపై నెపం

వివరాలు 2వ పేజీలో...



2లో...

# సర్వమతాల అభివృద్ధే లక్ష్యం

- రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశంలో ఎక్కడ లేవు
- క్రిస్మస్ దుస్తులను లాంఛనంగా పంపిణీ ప్రారంభం
- కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త :

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని పండుగలను ప్రభుత్వమే ఘనంగా నిర్వహిస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. క్రైస్తవులకు ఎల్లవేళలా అండదండలను అందించడం



2లో...

# రాష్ట్రపతి పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**- అధికారులతో కలెక్టర్, ఎస్పీలు సమీక్ష**

కొత్తగూడెం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:

ఈ నెల 28వ తేదీన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భద్రాచలం పర్యటన సందర్భంగా విధులు కేటాయించిన అధికారులు పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. మంగళవారం రాష్ట్రపతి పర్యటన సందర్భంగా చేయాల్సి న ఏర్పాట్లపై కలెక్టర్ సమావేశ మందిరంలో అధికారులతో ఆయన సమీక్షించారు. దేశంలో అత్యంత ప్రోటోకాల్ ఉన్నటువంటి వ్యక్తి రాష్ట్రపతి అని, అధికారులు విధుల నిర్వహణలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. నిర్దేశించిన పనులపై అధికారులు ముందస్తుగా పరిశీలన చేసి



16లో...

# నేటి నుంచి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు..!



# ఇదో సామంత రాజ్యం

(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మం రూరల్ మండలంలోని కొందరు అధికారుల తీరు ఆందోళనకు గురిచేస్తోంది. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారుల అక్రమాలతో చెరువు శిఖం భూములు ఫలహారంగా మారగా, ప్రస్తుత అధికారులు కూడా అదే పాట పాడుతున్నారు. ప్రధానంగా మండల పరిషత్ పరిధిలోని ఇరిగేషన్,పంచాయతీ అధికారుల ఏకపక్ష ధోరణులే ఇప్పుడు యావత్ మండలానికి శాపంగా మారాయి. ప్రధానంగా ఏదులాపురం గ్రామ పంచాయతీ ఫరిదిలో చోటు చేసుకుంటున్న అక్రమాలు అధికారుల ప్రమేయాన్ని చెప్పకనే చెబుతున్నాయి. ఏదులాపురం చెరువు శిఖం అక్రమణదారులకు గతంలో ఎన్ఓసిలు పుట్టుకురాగా ఇప్పటికే ఆ విషయంలో జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్ళకపోవడం గమనార్హం. మరో వైపు ఏదులాపురం పంట కాలువ పూర్తిగా కబ్జా కాగా పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు అప్పటి కలెక్టర్ కర్ణన్ విచారణకు ఆదేశించారు. అయితే ప్రస్తుత కలెక్టర్‌గా విపి గౌతమ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇప్పటి వరకు విచారణకు సంబంధించిన అంశాలను ప్రస్తుత కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళకపోవడం సంబంధిత అధికారులకే చెల్లింది.మరో వైపు ఏదులాపురం గ్రామ కార్యదర్శి నాగరాజు పేరుతో నాటి నుండి నేటి వరకు వేల కొద్ది నకిలీ డాక్యువమెంట్లు పుట్టుకొస్తున్నా సంబంధిత మండల అధికారులు అసలు ఆ విషయమే తమ దృష్టికి రాలేదన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరు అశ్చర్యానికి గురిచేస్తోంది. నాగరాజు పేరుతో నకిలీ ముద్రలు, ఫోర్జరీ సంతకాలతో ప్రభుత్వ భూముల్లో నిర్మించే ఇళ్ళకు కూడా అనుమతులు పుట్టుకొస్తుండటం సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమవుతోంది.







ఈ వ్యవహారంలో చివరకు జిల్లా పంచాయతీ అధికారులు స్పందించే వరకు స్థానిక అధికారులు మౌనం వీడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. గత కొంత కాలంగా ఇక్కడ తిష్ట వేసిన అధికారులు కొందరు రియల్టర్ల కనుసన్నల్లో పనిచేస్తూ అక్రమాలను చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారన్న అరోపణలున్నాయి. సంబంధిత అధికారుల తీరుపై ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ కొరవడటం, ఎవరికి వారే అన్న రీతిలో కొందరు అధికారులు స్వామి కార్యాల్లో మునిగి తేలుతుండటం వెరసి ఈ మండలం ఓ ప్రత్యేక సామంత రాజ్యంగా మారిపోయిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరో వైపు గ్రీన్ బెల్ట్ స్థలాల సేకరణలో కూడా కొందరు రియల్టర్‌లకు మినహాయింపులు ఇవ్వడానికి అధికారులు వెనుకాడకపోవడం ప్రభువుల పోకడకు నిదర్శనమవుతుంది.

### దిగు దిగు దిగు నాగా..

### కార్యదర్శి నాగరాజుకు ఉన్నతాధికారుల పిలుపు

నకిలీ ముద్రలు... ఫోర్జరీ సంతకాల విషయంలో అప్పటి ఏదులాపురం కార్యదర్శి నాగరాజు ఎట్టకేలకు పిలుపు వెళ్లింది. నాగరాజును ఖమ్మం రావాల్సిందిగా జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం నుండి మంగళవారం సమాచారం ఇచ్చారు. ప్రస్తుతం భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న నాగరాజు నేడో రేపో ఖమ్మం వచ్చి అధికారుల విచారణకు హాజరు కానున్నట్లు సమాచారం. నాగరాజు బదిలీపై వెళ్లినా ఆయన పేరుతో కొందరు చీటర్లు నకిలీ ముద్రలు సృష్టించి, ఫోర్జరీ సంతకాలతో వందల కొద్దీ రిజిస్ట్రేషన్‌లు చేశారు. వీరిలో ఓ ప్రముఖ రియల్టర్ ముఖ్య భూమిక పోషించాడు. ఏదులాపురంలో ఎక్కువ శాతం వెంచర్లు కలిగిన సదరు రియల్టర్ ఈ నకిలీల బాట పట్టగా ఆయన చూపిన తోవలో మరి కొందరు రియల్టర్‌లు ఇదే తప్పుడు మార్గాన్ని ఎంచుకున్నారు. ఫలితంగా నకిలీ డాక్యుమెంట్లతో నానాటికీ పెరిగిపోతున్న రిజిస్ట్రేషన్‌ల సంఖ్య వేలల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై వార్త దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితమవుతున్న నేపథ్యంలో ఎట్టకేలకు కదిలిన జిల్లా యంత్రాంగం నాగరాజుకు మంగళవారం కబురు పంపింది. అతను వచ్చిన తర్వాత సంతకాలను పరిశీలించి ఆ తరువాత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఫైళ్ల పరిశీలనకు వెళ్లాలని అధికారులు నిర్ణయించినట్లు సమాచారం.

### లోకాయుక్తకు ఫిర్యాదు :

ఖమ్మం రూరల్ మండలంలో చోటు చేసుకున్న పలు అక్రమాలలో అధికారుల పాత్రపై నిజాలు నిగ్గు తేల్చాలని స్థానికులు లోకాయుక్తను ఆశ్రయించారు. వైఎస్ షర్మిల క్యాంపు కార్యాలయం నిర్మాణం కొరకు ఇటీవల ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి వద్ద శంకుస్థాపన చేయగా ఆమెకు అమ్మిన భూమిపై పలు ఆరోపణలున్నాయి. అది గతంలో ప్రభుత్వ భూమి కాగా, ప్రస్తుతం ప్రైవేట్ వ్యక్తులకు ఏ నిబంధనల మేరకు ఇచ్చారన్న అంశంపై లోకాయుక్తను ఆశ్రయించారు. మరో వైపు ఖమ్మం రూరల్‌లోని ఏదులాపురం వేదికగా పుట్టుకొస్తున్న నకిలీ డాక్యుమెంట్ల ఫిర్యాదుపై స్థానిక అధికారుల నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో లోకాయుక్తను ఆశ్రయించక తప్పలేదని బాధితులు ప్రభాతవార్తకు తెలిపారు.

### ఇదిగో అధారాలు...

నకిలీ డాక్యుమెంట్ల వ్యవహారంలో ఆధారాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఏదులాపురం గ్రామ పంచాయతీ పరిధిలో అప్పటి కార్యదర్శి నాగరాజు పేరుతో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ప్లాట్ల కొనుగోలుదారులను మోసగించిన వ్యవహారాన్ని వార్త దినపత్రిక వెలుగులోకి తెచ్చిన విషయం విధితమే. అయితే ఈ నకిలీ రాకెట్‌లో కీలకపాత్ర పోషిస్తున్న ఓ ప్రముఖ రియల్టర్‌కు కొమ్ము కాస్తున్న కొందరు అధికారులు అబ్బే ఆ విషయమే తమకు తెలియదంటూ తప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఈ విషయం కాస్తా ఉన్నత స్థాయి విచారణ దిశగా వెళ్తుండటంతో బాధితులు ఒక్కొక్కరుగా తమకు జరిగిన అన్యాయాన్ని బయటపెడుతున్నారు. అందుకు సంబంధించిన నకిలీ డాక్యువమెంట్లతో కూడిన రిజిస్ట్రేషన్ పత్రాలను ప్రభాతవార్తకు అందించారు.

### విలేకరులపై నెపం :

నకిలీ డాక్యుమెంట్ల వ్యవహారంలో పీకల్లోతు కూరుకుపోయిన ప్రముఖ రియల్టర్ ఒకరు కేసు నుండి బయట పడేందుకు అప్పుడే మార్గాలు వెతుకుంటున్నాడు. నకిలీ డాక్యుమెంట్ల సృష్టి కర్తలు విలేకరులేనంటూ సదరు రియల్టర్ బుధవారం ఓ ఉన్నతాధికారికి చెప్పడం విశేషం. అయితే ఎవరు సృష్టించినప్పటికీ వాటిని వినియోగించుకొని ప్లాట్ల కొనుగోలుదారులను నిలువునా మోసగించింది ఎవరన్నది ఇప్పుడు తేలాల్సి ఉంది.

# సర్వమతాల అభివృద్ధే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో లాంఛనంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పేద క్రైస్తవులకు దుస్తులు పంపిణీ మంగళవారం ప్రారంభించారు. నేటి నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ఆయా చర్చిల ద్వారా క్రైస్తవ సోదరులతో కలిసి గిఫ్ట్స్ పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఖమ్మం నగరంలోని టబర్నికల్ బాప్టిస్ట్ చర్చి, రోటరినగర్‌లోని గుడ్ షెపర్డ్ చర్చి, కొత్తగూడెంలోని దైవ కృపా మందిరం, శ్రీనివాస్ నగర్‌లోని మాంటిఫోర్ట్ హైస్కూల్ చర్చిలో దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా చర్చిలలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.... క్రిస్మస్ సంబురాలను ఘనంగా నిర్వహించుకోవడంతో పాటు, పండుగను సంతోషంగా జరుపుకునే విధంగా క్రైస్తవులకు కొత్త బట్టలను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశంలో ఎక్కడా వెతికిన దొరకదని, అన్ని మతాలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ హైదరాబాద్‌లో క్రిస్టియన్ భవన నిర్మాణం కొరకు స్థలంతో పాటు నిధులను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. క్రైస్తవ సోదరులకు ఎల్లవేళలా కొండంత అండగా ఉంటానని మంత్రి పువ్వాడ హామి ఇచ్చారు. పేదల అభ్యున్నతికి కృషి చేస్తూ కేవలం పండుగ కిట్‌లను అందించడం మాత్రమే కాకుండా అడగక ముందే అనేక మంది పేదల అభ్యున్నతికి నిధులను మంజూరు చేస్తూ, అనుక్షణం మీకు అండగా ఉంటామన్నారు. భిన్నత్వంలో ఏకత్వంగా సర్వమతాల సమ్మేళనంగా ఉన్న భారతదేశంలో అందరి అభ్యున్నతిని కాంక్షిస్తూ అన్ని మతాలకు ఐక్యం చేస్తూ, అందరు సోదరభావంతో మెదిలేలా అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక అనేక పండుగలను రాష్ట్ర పండుగలుగా గుర్తించడం జరిగిందని, ప్రతి క్రిస్మస్ పండుగకు పేద, బీదలకు బహుమతులను పంపిణీ నిర్వహించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో 2000చొప్పున కిట్‌లను పంపిణీ చేయగా, ఖమ్మం నియోజకవర్గంలో 5వేల కిట్‌లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కులాలకు, మతాలకు అతీతంగా పనిచేస్తున్న పనిచేస్తున్న ప్రభుత్వం మన భారతదేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్న ఒకే ఒక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వత మొదటి పండుగ క్రిస్‌మస్ పండుగ అప్పుడే మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిశ్చయించుకున్నారని, మతాలకు అతీతంగా ప్రతి పండుగలో మన ప్రభుత్వం భాగస్వాములై ఒకే కుటుంబం వలే జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్, కార్పొరేటర్లు పగడాల శ్రీవిద్య, రావూరి కరుణ, జాన్‌బీ, యర్రా గోపి, తహశీల్దార్ శైలజ, ఎఎంసీ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, ఆర్‌జేసీ కృష్ణ, టీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, చర్చి పాస్టర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పసుపుమయమైన ఖమ్మం

(మొదటి పేజీ తరువాయి..)

పసుపుమయమైంది. అది అలా ఉండగా బుధవారం ఉదయం హైదరాబాద్‌లో బయలుదేరి ఎల్‌బినగర్, హయత్‌నగర్, చౌటుప్పల్, నారాయణగూడెం మీదుగా మధ్యాహ్నం 2.30 గంటలకు సూర్యాపేట, ఖమ్మం జిల్లా సరిహద్దు అయిన కూసుమంచి మండలం నాయకన్‌గూడెం చంద్రబాబు చేరుకుంటారు. అనంతరం కేశవాపురంలో ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించి ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్‌రోడ్, ఖమ్మం నగరంలోని మయూరిసెంటర్‌కు చేరుకుంటారు. అక్కడ నుండి సర్దార్ పటేల్ స్టేడియం వరకు ఒపెన్‌టాప్ వాహనంలో ర్యాలీగా సర్దార్ పటేల్ స్టేడియానికి చేరుకుని సభలో ప్రసంగిస్తారు. సభ అనంతరం చింతకాని మండలం పాతర్లపాడుకు చేరుకొని అక్కడ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పాతర్లపాడు, నాగులవంచ, ఎపీలోని ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు మీదుగా విజయవాడ చేరుకుంటారు.

# రాష్ట్రపతి పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

లోటుపాట్లు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పట్టణాన్ని పరిశుభ్రం చేయాలని పంచాయతీ అధికారులకు సూచించారు. రహదారుల వెంట వ్యర్థాలు తొలగించాలన్నారు. ఎస్పీ వినీత్ మాట్లాడుతూ... కాన్వాయ్ వాహనాలను తనిఖీ చేయాలని ఆర్టీవోకు సూచించారు. ఆగిపోయిన ఆవాహనాలు తొలగించడానికి క్లైయిన్స్, అందుబాటులో ఉంచాలని చెప్పారు. గుర్తింపు కార్డులు జారీ చేసిన అధికారులకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్పీ రోహిత్‌రాజు, డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు, డీపీవో రమాకాంత్, డీఎంహెచ్‌వో సుకృత పాల్గొన్నారు.



# బీటీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలి



**నల్లబెల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

బీటీ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని తప్పని సరిగా పాటించాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. నల్లబెల్లి మండలంలోని జాతీయ రహదారి నుండి మండల కేంద్రం మీదుగా దుగ్గొండి మండలం గిర్నిబావి వరకు 15 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన బీటీ రోడ్డు పనులను మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి దశ పనులు నెల రోజుల్లో పూర్తి కానున్నాయని అనంతరం రెండో దశ పనులు ప్రారంభం అవుతాయని ఆయన పేర్కొన్నారు. నాణ్యతతో కూడిన పనులను చేపడితే పలు కాలాల పాటు ప్రజలు గుర్తిస్తారని ఇది గ్రహించి పటిష్టమైన పనులను చేపట్టాలన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్న సంబందిత గుత్తేదారులను ఎమ్మెల్యే అభినందించారు. మిగతా పనులను త్వరలో ప్రారంభిస్తామని ఈ పనులు ప్రారంభం కావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి డీఈ రమాదేవి, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంబురంగా 'మడత' జన్మదిన వేడుకలు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు పురపాలక మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్ జన్మదిన వేడుకలను మడత యువసేన, అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి సంబురంగా జరుపుకున్నారు. మంగళవారం మడత వెంకట్‌గౌడ్ జన్మదినంను పురస్కరించుకుని స్థానిక పాతబస్టాండ్ వద్దగల ఐత ఫంక్షన్ హాల్‌లో మడత యువసేన, అభిమానులు భారీ కేక్‌ను కట్ చేసి మడత వెంకట్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేసి భారీగా బాణాసంచాను పేల్చుతూ సంబురాలు చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలోకు చేరుకుని అక్కడికి వైద్యం కోసం వచ్చిన రోగులకు పాలు,పండ్లను పంపిణీ చేశారు.



అనంతరం మండలంలోని అనాథాశ్రమంలో ఉండే పిల్లలకు దుప్పట్లను పంపిణీ చేసి భోజనాలను ఏర్పాటు చేశారు. హరిహరక్షేత్రంలో అయ్యప్పమాలధారులకు మడత జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మడత జై అంటూ మడత యువసేన సభ్యులు, అభిమానులు నినాదాలను చేశారు. ఈ సందర్భంగా మడత యువసేన సభ్యులు మాట్లాడుతూ మడత వెంకట్‌గౌడ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల చల్లగా ఉండాలని భగవంతున్ని వేడుకున్నారు. ఇల్లెందు ప్రజల గుండెల్లో మడత వెంకట్‌గౌడ్ ఉన్నారని ఎంతో మంది యువకులకు ఆయన ఆదర్శప్రాయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కమల్‌కుమార్‌కోరి, బానోత్ సరోజ, ఎస్.కె ఇమామ్‌బేగ్, షేక్.మునాఫ్, కోడి రాజేందర్, మామిడి శివ, కోటగిరి పూనం కోటి, ఓ.శ్రీనివాస్, బొల్లి రాజు, సిహెచ్ రమేశ్, మున్నా, శేషు, భరత్, స్వామినాయక్, పెద్దినేని హరినాథ్‌బాబు, సతీశ్, జేమ్స్ విక్కీ, వెంకన్న, మేకల నగేశ్, జాన్సన్, శ్రీను పాల్గొన్నారు.

# నడిరోడ్డుపై ఆటో, కారు ఢీ: ఎనిమిది మందికి తీవ్రగాయాలు

## ముగ్గురి పరిస్థితి విషమం -ఖమ్మం తరలింపు

దమ్మపేట రూరల్ , ప్రభాతవార్త : రాష్ట్రీయ రహదారిపై మందలపల్లి ప్రధాన సెంటర్‌లో మంగళవారం సాయంత్రం ఘోర ప్రమాదం జరిగింది. ప్రతినిత్యం జీవనం చేసుకునే కూలీలు తమ పనులు చేసుకున్న తర్వాత ఇంటికి తిరిగి వెళ్ళే సమయంలో తమ ఇళ్ళకు అతి దగ్గరలో అందరూ చూస్తుండగానే ఘోరం జరగింది. దాదాపుగా అర్ధగంట సేపు అక్కడ ఉన్న స్థానికులు నిర్ఘాంతపోయారు. అరుపులు కేకలతో ఆ ప్రధాన కూడలి మొత్తం గందరగోళంగా మారింది. ఆటోలో వెళుతున్న మొత్తం 13 మంది కూలీలలో 8 మందికి తీవ్రగాయాలయ్యాయి. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం వైద్యశాలకు తరలించారు. ఖమ్మం తరలించిన వారిలో నాగమణి (20), సూరమ్మ (55) ,కుమారి (51) ఉన్నారు. వీరికి తలకు, ఎముకలకు బాగా గాయాలయ్యాయనా వైద్యురాలు పొన్నగంటి మాధురి తెలిపారు. కాగా మిగిలిన సత్యవతి,



రాణి,సీత,పోలమ్మ,భవాని లకు స్వల్పగాయాలు కాగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్నారు. స్థానికులు,బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మందలపల్లికి చెందిన కొందరు మహిళలు తన గ్రామంలో ఉన్న మొక్కజొన్న తోటలో పనికి వెళ్ళారు. అక్కడ పని పూర్తయ్యింది. ఇంకా సమయం ఉండటంతో ముష్టిబండ దారిలో ఉన్న రైతు మరొక మొక్కజొన్న తోటలోకి తీసుకువెళ్ళాడు. అక్కడ కూడా పనులు ముగించుకొని పాసింజర్ ఆటోలో 13 మంది కూలీలు ఇబ్బందికరంగా కూర్చొని మందలపల్లి వైపు వస్తుండగా రోడ్లును దాటే సమయంలో ఆటో డ్రైవర్ గమనించడం తప్పిదం మూలంగానే అశ్వారావుపేట వైపు నుండి వేగంగా వస్తున్న కారు ఆటోను ఢీ కొట్టింది. కారు డ్రైవర్



నియంత్రణ చేయాలని ప్రయత్నించినప్పటికి ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. దీంతో ఒక్కసారిగా భాదితుల ఆర్తనాదాలు అక్కడ మిన్నంటాయి. కొద్దిసేపటికి పరిసర ప్రాంతాలలో ఉన్నవారి సహాయంతో సమీపంలో ఉన్న ప్రాథమిక వైద్యశాలకు తరలించారు. వైద్యురాలు మాధురి వెంటనే స్పందించి తన సిబ్బందితో ప్రథమ చికిత్స చేశారు. తీవ్రంగా గాయాలైన వారిని మెరుగైన చికిత్స కోసం ఖమ్మం వైద్యశాలకు తరలించారు.బంధువుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ యస్సై శ్రావణ్ కుమార్ సంఘటనా స్థలానికి వెళ్ళి తన సిబ్బందితో పరిశీలించారు. కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 50 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత

తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త : పేదల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్న ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం రాత్రి మాటు వేసి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తిరుమలాయపాలెం మండలంలోని పిండిపోలు గ్రామానికి చెందిన శంకర్ అనే వ్యక్తి పలు గ్రమల నుండి సేకరించిన 50క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని అజ్మీరా తండా నుండి డీసీఎం ద్వారా అక్రమ రవాణా చేస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. ఈ దాడిలో ఎపీఏ5టీయు 4356 నెంబర్ గల డీసీఎం వ్యాన్‌తో పాటుగా డ్రైవర్ శివ, మరో వ్యక్తి కుక్కల రమణని పోలీసులు నింధితులుగా గుర్తించారు. పట్టుబడిన రేషన్ బియ్యాన్ని పలువురి వదనద తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇతర ప్రాంతాల్లోని మిల్లులకి అధిక ధరకు విక్రయిస్తూ లక్షలు గడిస్తున్నాడు. పట్టుబడిన సదరు వ్యకినత గతంలో పలుమార్లు రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తూ పోలీసులకీ, సివిల్ సప్లై అదికారులకు పట్టుబడిన తీరు మార్చుకోకపోవడం గమనార్హం. పట్టుబడిన



నింధితులపై కేసులు నమోదు చేసి డీసీఎం వ్యాన్‌ని స్థానిక పోలీస్ స్టేషన్‌కి తరలించారు

**- "3పువ్వులు 6కాయులు"గా రేషన్ దందా...**

ప్రదానంగా మండలంలోని కాకరవాయి, సోలిపురం, బచ్చోడు, సుబ్లేడు, పిండిప్రోలు, జల్లేపల్లి, కొక్కొరేణి గ్రామాల్లో పెద్ద ఎత్తున రేషన్ దందా నడుస్తుంది. కొందరు వ్యక్తులు సిండికేట్‌గా ఏర్పడి బియ్యాన్ని జిల్లా దాటిస్తున్నారు. నిరుపేదల కడపు నింపేందుకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యాన్ని కొందరు డీలర్ల నుండి కొనుగోలు చేసి రూ. లక్షలకి విక్రయిస్తున్నారు. ఈజీ డబ్బుకు అలవాటు పడిన కొందరు ఈ అక్రమ వ్యాపారాన్ని ప్రధాన వృత్తిగా ఎంచుకున్నారు. ఈ అక్రమ వ్యాపారంలో ఎజెంట్లని నియమించుకుని పేదల కడుపు కొడుతూ "3పువ్వులు 6కాయలు"గా రేషన్ దందాని కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి అక్రమ రవాణాకి అడ్డుకట్ట వేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**- నకిలీపై నిఘా ఉంచాల్సిందే....**

ఇటీవల కాకరవాయి, బచ్చోడు, పిండిప్రోలు గ్రామాల్లో కొందరు వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులమని, విలేకరులమని చెప్పి రేషన్ మాఫియా నుండి పెద్ద ఎత్తున డబ్బులు వసూల్ చేస్తున్నారు. నిత్యం గ్రామాల్లో గస్తి కాస్తూ విలేకరులమని తిరుగుతూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇదే కాకుండా కొందరు ఆన్‌లైన్ బ్యాచ్ ఇసుక, బెల్లం, గుట్కా వ్యాపారులను సైతం బెదిరిస్తూ డబ్బులు గుంజుతున్నారని సమాచారం. నిజాయితీగా పనిచేసే పోలీసులు, నిజాలు వెలికితీసే పేరున్న పాత్రికేయుల పేర్లు చెప్పి అక్రమ దందాకి పాల్పడుతున్న వారిపై పోలీస్ వ్యవస్థ నిఘా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# విష్ణు పార్ధీవదేహానికి సండ్ర నివాళులు

పెనుబల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

మండల పరిధిలోని మండాలపాడు గ్రామానికి చెందిన కొరకొప్పు విష్ణు గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మంగళవారం మృతిచెందారు. శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కొరకొప్పు విష్ణు పార్ధీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# నేరాలు-దారుణాలు

## కార్మికుల సమ్మెకు ఏఐటీయూసీ మద్దతు




ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: తెలంగాణ సివిల్ సప్లై, జీసీసీ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో ఆరురోజులుగా చేస్తున్న సమ్మెకు ఏఐటీయూసీ మద్దతు తెలుపుతుందని సంఘం డివిజన్ అధ్యక్షులు జంగంపల్లి మోజేశ్, శంశుద్దీన్ పేర్కొన్నారు. సివిల్ సప్లై, జీసీసీ హమాలీ యూని యన్ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నప్పటికీ అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యధో రణితోవ్యవహరిస్తుందన్నారు. జనవరి 2022 నుంచి పెరిగిన వేతనాలను అమలు చేయకపోవడం, చేసిన అగ్రిమెంట్‌ను అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. పీఎఫ్,ఈఎస్ఐ, పెన్షన్, భీమా సౌకర్యాలు కల్పించాలని, గుర్తింపు కార్డులను అందించాలని, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరవేని సదానందం, రామూర్తి, కొత్త రాజయ్య, గాంధీ, పోలు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆటల పోటీల నిర్వహణ



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఏరియాలోని ఉద్యోగుల కుటుంబాల మహిళలకు, సేవా సభ్యులకు ఆటల పోటీలను సింగరేణి పాఠశాల ఆవరణలో మంగళవారం నిర్వహించారు. బాల్-ఇన్ బకెట్, బాంబ్ ఇన్ ది సిటీ, బౌలింగ్ బాల్, త్రోబాల్ తదితర పోటీలను నిర్వహించారు. విజేతలకు సింగరేణి దినోత్సవ వేడుకల రోజు బహుమతులు అందజేయనున్నారు. కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి జి.శ్రీహరి, పీఈటపిప వీరభద్రయ్య, పీఎస్ ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ బొద్దుల శ్రీనివాసు, సంగాల సుధాకర్, విజయ, పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



ఇల్లెందు, ప్రభాతవార్త : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డీసీసీబి ఖమ్మం 2023 సంవత్సరం క్యాలెండర్‌ను మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీసీబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, బ్రాంచి మేనేజర్ నాగమణి, రైతుబంధు సభ్యుడు పులిగండ్ల మాధవరావు, ఆత్మ కమిటీ ఛైర్మన్ బావ్‌సింగ్‌నాయక్, రేణుక, పరుచూరి వెంకటేశ్వరరావు, గంద్రతి చంద్రావతి, సన రాజేష్, భాగ్య పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కౌన్సెలింగ్ నిర్వహణ



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు ఏరియాలో ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపుపై ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య కౌన్సిలింగ్ నిర్వహించారు. బి-టైప్ క్వార్టర్ కౌన్సిలింగ్ చేపట్టి ప్రెష్ ఎలాట్‌మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ కొరకు దరఖాస్తు చేసుకున్న, అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించారు. ఎస్వోటూజీఎం మాట్లాడుతూ కేటాయింపు పూర్తి పారదర్శకంగా, ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబంధనలకు అనుగుణంగా కేటాయించామన్నారు. కార్యక్రమంలో ఏజీఎం ఇఅండ్ఎం జి.ప్రభాకర్‌రావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, జూనియర్ అసిస్టెంట్ జి.వీరన్న పాల్గొన్నారు.




## శ్రీముత్యాలమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుమ్ముగూడెం గ్రామానికి చెందిన దల్లి వేణుబాబు, మణి దంపతులు వారి కుటుంబసభ్యులు హాసిని, రోషిని, వర్షిణి ఇచ్చిన నూతన పట్టువస్త్రాలతో అమ్మవారికి అలంకరించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవాలయంలో అన్నదానాన్ని నిర్వహించారు. లక్ష్మీనగరం గ్రామానికి చెందిన నంబూరి సురేష్ దంపతులు అన్నదాన కార్యక్రమంలో పెరుగును దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ ప్రారంభం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు నూతనంగా ప్రవేశపెట్టిన న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం బుధవారం ప్రారంభించనున్నారు. మండల పరిధిలోని పర్ణశాల దుమ్ముగూడెం, నర్సాపురం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇప్పటికే గర్భిణీ స్త్రీలకు అందించే న్యూట్రిషన్ కిట్లు చేరుకున్నాయి. ఈ కిట్లను స్థానిక ప్రజాప్రతినిధులచే బుదవారం వైద్యఆరోగ్యశాఖ అధికారులు అందించనున్నారు. గర్భిణీలు స్త్రీలకు రక్తహీనత తగ్గించేందుకు, పోషకవిలువలు పెంపొందించేందుకు, న్యూట్రిషన్ కిట్లలో కిలో న్యూట్రిషన్ మిక్స్ పౌడర్, కిలో ఖర్జూరం, ఐరన్ సిరప్ బాటిల్స్, 500ల గ్రాముల నెయ్యి, ఆల్‌బెండోజన్ టాబ్లెట్‌లు, పప్పు, పాస్టిక్ బాస్కెట్‌లను కలిపి ఒక కిట్‌గా అందించనున్నారు.

## నేడు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**-సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్**

భద్రాచలం ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణ సమస్యలపై అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని, అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు పథకం అమలు చేయాలని, భద్రాచలం పట్టణంలోని ఆసరా ఫించన్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలని, కొత్త రేషన్ కార్డులు, అదే విధంగా భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీని మూడు గ్రామ పంచాయతీలుగా విభజించే జీవో నెంబర్ 45 రద్దుచేసి ఒకటే గ్రామ పంచాయతీగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ, బుధవారం జరిగే మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన జయప్రదం చేయాలని పట్టణ ప్రజానీకానికి సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు.

## ముక్కోటి సందర్బంగా ముమ్మరంగా పారిశుధ్ధ్య కార్యక్రమాలు

**-పర్ణశాలలో పుష్కరఘాట్‌లను శుభ్రపరుస్తున్న సిబ్బంది**

**-పర్యవేక్షించిన ఎంపీవో ముత్యాలరావు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులను ముమ్మర పరిచారు. ఈ నెల 23 నుండి పర్ణశాలలో అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతున్నాయి. జనవరి 1న తెప్పోత్సవం, 2వ తారీఖున ఉత్తరద్వార దర్శనం కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పర్ణశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా మండల అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, దేవాలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. పర్ణశాలలోని గోదావరి వద్ద పుష్కరఘాట్‌లను పంచాయతీ సిబ్బంది శుభ్రపరుస్తున్నారు. ఈ పనులను దుమ్ముగూడెం ఎంపీవో ముత్యాలరావు, మంగళవారం పర్యవేక్షించారు. తాత్కాలిక డ్రస్సింగ్‌రూం, తాత్కాలిక మరుగుదొడ్లు, శానిటేషన్ పనులను చేస్తున్నారు. పర్ణశాలకు వచ్చే భక్తులు ముక్కోటి సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించే విధంగా అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. పుష్కరఘాట్‌ల సమీపంలో గోదావరి నది వద్ద గజ ఈతగాళ్ళను కూడా నియమించనున్నారు. భక్తులకు, త్రాగునీరు అందేలా పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. పర్ణశాల దేవాలయంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనం త్వరితగతిన జరిగేలా దేవాలయ అధికారులు అన్ని చర్యలు చేపట్టారు. ఈ నెల 23వ తేదీ నుండి వివిధ అవతారాలలో శ్రీస్వామి వారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. అలాగే వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా ఈ నెల 23 నుండి దేవాలయంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు దేవాలయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పర్ణశాలలో శానిటేషన్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఎంపీవో ముత్యాలరావు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గాదె ప్రసాదరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## ఛలో ఖమ్మంకు కదలిరండి -వ్యకాస

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఖమ్మం లో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం మహా సభలకు కార్మికులు అధిక సంఖ్య లో తరలి రావా లని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మచ్చా వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకుడు, మాజీ డీసీసీబీ చైర్మన్ యలమంచి రవికుమార్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మారాయిగూడెం గ్రామంలో వ్యకాస జనరల్ బాడీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఈ నెల 29,30,31 తేదీలలో ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలకు కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్, తమ్మినేని వీరభద్రం, మాజీ ఎంపీ మిడియం బాబురావు, బి.వెంకట్‌తో పాటు అనేక మంది నాయకులు, మేధావులు పాల్గొననున్నారని ఈ మహాసభకు ఇంటికో మనిషి, ఊరికో బండి కదలిరావాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు కదిలిరావాలని రైతులకు రైతు బందు ఇచ్చినట్లే వ్యవసాయ కార్మికులకు కూలీబంధు పథకం పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహాసభల వాల్‌పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కారం పుల్లయ్య, సర్పంచ్ టి.తిరుపతిరావు, సున్నం వెంకటేశ్వర్లు, పెనుబల్లి ప్రసాద్, సరియం ప్రసాద్, జలకం గంగరాజు, సోందె అర్జున్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**-సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

భద్రాచల పట్టణంలోని రాజుపేట కాలనీలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా జెండా ఆవిష్కరణలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 29 నుంచి 31 వరకు ఖమ్మంలో జరిగే రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని, 29వ తేదీన ఖమ్మంలో భారీ బహిరంగ సభ ఉన్నందున ప్రజలు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ జెండా ఆవిష్కరణకు సీనియర్ నాయకులు ఎం.వి.ఎస్. నారాయణ, భూపతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, పట్టణ కమిటీ సభ్యులు ఎన్.లీలావతి, డి.లక్ష్మి, ఎన్.నాగరాజు, శాఖ కార్యదర్శి డి.రామకృష్ణ, కాకా రమణ, ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.



## వలస ఆదివాసీ పిల్లలను కాపాడాలి-జీఎస్‌పీ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలంలో చాలా మంది ఆదివాసీ పిల్లలు లేబర్ సప్లై అని కాంట్రాక్టర్లు లైసెన్సు ఓనర్లు అని చెప్పుకుంటు తిరుగుతూ పక్క రాష్ట్రలైన ఆంధ్ర, ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ వలస కార్మికుల వారి ఆర్థిక స్థితి గతులను ఆసరాగా తీసుకుని జిల్లా, స్థానిక కాంట్రాక్టర్లు కలిసి మా దగ్గర ఉపాధి కోసం వచ్చే వారికి పని కల్పించ బడును అని శ్రమ దోపిడికి పాల్పడుతున్నారని తెలంగాణ రాష్ట్ర గోండ్వాన సంక్షేమ పరిషత్ అధ్యక్షులు పాయం సత్యనారాయణ ఆరోపించారు. అందులో భాగంగా చైల్డ్ లేబర్ చిన్న వయసు గలవారిని 14, 15, 16 సంవత్సరాల భారత రాజ్యాంగము కల్పించిన



ఏజెన్సీ 5 షెడ్యూల్‌కు విరుద్ధంగా ఆదివాసీల పిల్లలను వివిధ పనులకు ప్రోత్సహిస్తున్నారని, అలాగే రాష్ట్రాలు దాటిస్తున్నారని మండిపడ్డారు. లేబర్ సప్లై కాంట్రాక్టర్లపై సప్లై చేసే వారిపై చైల్డ్ చట్టాల 1989 యాక్ట్, ఆర్2019 యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి ఆదివాసీ చిన్న పిల్లలను పనులకు పంపిస్తున్న అక్రమ రవాణాని అరికట్టాలని కోరారు. ఆదివాసీల పిల్లలను కాపాడాలని చైల్డ్ వెల్ఫేర్ 1098కి ఫోన్ చేయగా సరఫరా చేసే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అఖిల భారత మానవ హక్కుల సంఘం అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్ డిమాండ్ చేశారు.

# పండితాపురంలో పర్యటించిన జడ్పీ సీఈవో

**కామేపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త :**
ఇల్లందు, ఖమ్మం ప్రధాన రహదారిలోని కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని పండితాపురం కృష్ణప్రసద్ పశువుల సంతలో నూతనంగా నిర్మించిన షెడ్లను దుకాణ సముదాయం, మూత్రశాలలను జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఇంజం వెంకటఅప్పారావు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్ ఆదేశాల మేరకు సీఈవో సందర్శించి షెడ్లను పరిశీలించారు. అదే విధంగా మూత్రశాలను పరిశీలిచారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలను చేసి





సంతలో సౌకర్యాలను పంచాయితీ ఆద్వర్యంలో మెరుగుపరచడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం నర్సరీని సందర్శించారు. మొక్కల పెంపకం నిమిత్తం చేపట్టిన బ్యాక్ పీలింగ్ పనులను పరిశీలించారు. మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని, స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యత నివ్వాలని సీఈవో కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, సర్పంచ్ మూడు దుర్గాజ్యోతి, పంచాయితీ కార్యదర్శి గుగులోత్ నెహ్రూ, పంచాయితీ సిబ్బంది, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేసిఆర్

**- రాష్ట్రష ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట రైతుల ఆత్మహత్యలు - బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ**

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
రైతుల పట్ల కేసిఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వారి పాలనకు పరాకాష్ట రైతుల ఆత్మహత్యలు అని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ కేసిఆర్ పాలనపై ధ్వజమెత్తారు. మంగళవారం బిజెపి కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షురాలు పుల్యాల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాషంలో నెలకొన్న రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాజిపేట తహసీల్దార్‌కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు రోజుకొక్క చోట జరుగుతున్న కేసిఆర్ స్పందించకపోవడం సిగ్గు చేయటని ఆగ్రహం వ్యక్తం పంట దిగుబడి లేక పెట్టుబడి రాకపోవడంతో పాటు చివరికి టిఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకొంటుందన్న ఆశకూడా రైతుల్లో చచ్చిపోయిందన్నారు. రాష్ట్రంలోని రైతులను ఆదుకోవడం మరిచిన కేసిఆర్ తన తాత జాగీరా అన్నట్లు పోయి పంజాబ్ రైతులకు డబ్బులు పంచడానికి వెళ్లి అవి కాస్తా చెక్‌బౌన్సులు అవ్వడం బట్టి చూస్తే తనకి రైతుల పట్ల ఎంత శ్రద్దో అర్థమవుతుందన్నాని ఎద్దేవా చేశారు వెంటనే రాష్ట్రంలో నెలకొన్న రైతాంగ



సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో విడతల వారిగా ఆందోళనలు ఉధృతం చేస్తామని రావు పద్మ హెచ్చరించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ 2018 ఎన్నికల మేనిఫేస్టోలో హామీ ఇచ్చిన విధంగా లక్ష రూపాయల వ్యవసాయ రుణ మాఫీని వడ్డీతో సహ సంపూర్ణంగా అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన తెలంగాణలో అమలు చేయకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వెంటనే ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్తం తన వంతు ప్రీమియం చెల్లించి ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలన్నారు. వడ్ల కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి సహకరిస్తున్న, నేటి వరకు పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయకుండా రైతులకు గురి చేయడం కాకుండా హమాలీ పైసలు కేంద్రం ఇస్తున్న రైతుల వద్ద వసూలు చేయడాన్ని నిలిపివేయాలన్నారు. అలాగే కొనుగోలు కేంద్రంలో రైతులకు నష్టం జరకుండా చూడాలన్నారు. దరణిపోర్టల్‌లో ఇబ్బందులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర నర్సింగ్‌గౌడ్, అధికార ప్రతినిధి చాంద్‌పాషా, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అమృత్‌రావు, డివిజన్ అధ్యక్షులు భగవాన్ ఉపాధ్యయ, బిజెపి నాయకులు గుంటి కుమారస్వామి, పెసరు తికల్, జీవన్, కుమారస్వామి, శ్రీను, జరీన తదితరులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ పద్దతుల ద్వారా సులభతరంగా విద్యుత్ బిల్లులు చెల్లించాలి

**-సీయండి అన్నమనేని గోపాల్‌రావు**

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
ఆన్‌లైన్ పద్దతుల ద్వారా సులభంగా తమ కరెంటు బిల్లులను చెల్లించేలా ప్రోత్సహించాలని సియండి అన్నమనేని గోపాల్‌రావు అన్నారు. నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, విద్యుత్ భవన్, నక్కలగుట్ట హన్మకొండ, కార్పొరేట్ కార్యాలయంలో మంగళవారం సంస్థ చైర్మన్, డైరెక్టర్లు బి. వెంకటేశ్వరరావు, పి.గణపతి, పి.సంధ్యారాణి, పి.మోహన్‌రెడ్డి, వి.తిరుపతిరెడ్డి, వరంగల్ మహబూబాబాద్ జిల్లాల ఎస్ఈవలోత్తో, డీఈలతో, ఏడీఈ, ఏఈ, ఎస్ఏవోలతో సమీక్షా



సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో వారు మాట్లాడుతూ వినియోగదారులు ఆన్లైన్ పద్దతుల ద్వారా సులభంగా తమ కరెంటు బిల్లులను చెల్లించేలా ప్రోత్సహించంఆలని అన్నారు. వర్క్ ఆర్డర్స్, ఒక సంవత్సరంపైబడినవి పూర్తి చేయాలని కోరారు. ఈ ఆర్‌వోలతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని అన్నారు. సబ్ స్టేషన్‌ల తనిఖీలు సెక్షన్ల పరంగా చేపట్టాలన్నారు. సెక్షన్ల వారిగా ఓఅండ్ఏం స్టాఫ్‌లతో మీటింగ్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. 33,11 కేవి ఫీడర్లు, ట్రాన్సా ఫార్మర్లు, ఓవర్‌లోడ్‌లను గుర్తించి వాటికి కార్యచరణ ప్రణాళిక తయారు చేసుకొని ఓవర్‌లోడ్‌ను తగ్గించే ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేతన ఒప్పంద అమలు కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

**కోల్‌బెల్ట్, డిసెంబర్ 20, ప్రభాతవార్త**
దేశంలోని బొగ్గు గని కార్మికుల వేతన ఒప్పందం విషయంలో కోలిండియా యాజమాన్యం మొండి వైఖరి అవలంబిస్తున్నందున పోరాట ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) భూపాలపల్లి బ్రాంచీ అద్యక్ష, కార్యదర్శులు వంగాల రామస్వామి, కంపేటి రాజయ్య కోరారు. పట్టణంలో శ్రామిక భవనంలో విలేకరులతో వారు మాట్లాడుతూ కోలిండియా యాజమాన్యం, జాతీయ కార్మిక సంఘాల మధ్య వేతన సవరణ విషయంలో పలుమార్లు సమావేశాలు జరిగినా ఎలాంటి పురోగతి లేకుండా పోయిందని ఆరోపించారు. పలుమార్లు సమావేశాలు నిరహించి సమస్యకు పరిష్కారం చూపకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, యూనియన్లు 30 శాతం నుండి 28 శాతంకు వేతన సవరణ విషయంలో తగ్గినా యాజమాన్యం నుండి ఎలాంటి ప్రతిపాదనలు రాకపోవటంతో యూనియన్‌లు బహిష్కరించటం జరిగిందన్నారు.




## ఎస్సీ వర్గీకరణపై బీజేపీ తక్షణమే తేల్చాలి



**మధిర, డిసెంబర్ 20, ప్రభాతవార్త :**
ఎస్‌సీల వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం బీజేపీ పార్టీలు తక్షణమే నిర్ణయం తీసుకోవాలని లేకుంటే రాజకీయ పతనం తప్పదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పూరపాటి ప్రభాకర్ మంగళవారం పేర్కొన్నారు. మధిర లో దీక్ష శిబిరం వద్ద మాట్లాడుతూ.... ఎస్సీ వర్గీకరణకు ఈ శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో చట్టబద్దత కల్పించాలని, బీజేపీ సామాజిక న్యాయాన్ని విస్మరిస్తే భారీ ముల్యాన్ని చెల్లించక తప్పదని పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని ఎనిమిద న్నర సంవత్సరాల నుండి కాలయాపన చేస్తున్నదని, వర్గీకరణ అంశాన్ని తేల్చకుండా నాన్చితే తగిన మూల్యాన్ని చెల్లించకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కూరపాటి సునీల్, జూకుంట్ల శ్రీనివాస్, గుమ్మడి రామరావు నాయుడు, కనకపూడి శ్రీను, రాయబారపు దాసు, తడకమల్ల పుల్లయ్య, కోట హన్మంతరావు, తాటికొండ వెంకటరత్నం, గట్టిగుండె కిషోర్, పొట్ట రమణ, పగిడిపల్లి రవీంద్ర, గట్టిగుండ క్రాంతి పాల్గొన్నారు.

## నేడు క్రిస్మస్ కానుకల పంపిణీ

**మధిర,డిసెంబర్ 20 ప్రభాతవార్త :**
క్రిస్మస్ పర్వదినాన పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న క్రిస్మస్ కానుకల పంపిణీ కార్యక్రమాన్ని బుదవారం చేపట్టనున్నట్లు తహశీల్దార్ రాంబాబు తెలిపారు. మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

## కంటి వెలుగు విజయవంతానికి సమీక్ష



**మధిర,డిసెంబర్ 20 ప్రభాతవార్త :**
ణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే త కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మెండం లలిత అధ్యక్షతన ప్రభుత్వ వైద్య అధికారులు రెవిన్యూ మున్సిపల్ పంచాయితీరాజ్ అధికారులతో కలిపి సమీక్ష నిర్వహించారు. ఎంపీపీ లలిత మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక అత జయకర్ కమిషనర్ రమాదేవి ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ... తమ తమ పరిధిలో కౌన్సిలర్లు వార్డు మెంబర్లు సర్పంచులు, ఎంపిటీసీలు ప్రతి ఒక్క కుటుంబం కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు నిర్వహించుకునేలా చూడాల్సిన బాధ్యతను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా॥ వెంకటేష్, డా॥ శశిధర్, మండల రెవిన్యూ అధికారి రాళ్ళబండి రాంబాబు, ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఎఈవో ప్రభాకర్‌రావు, ఎలక్ట్రికల్ ఎఈ నాగేశ్వరరావు, అనిల్, ఎంపీవో శాస్త్రీ, మాలూరుపేట, దెందుకూరు ఆరోగ్య పర్యవేక్షణ అధికారులు శరత్‌బాబు, గోవిందు, పీహెచ్ఎన్ రమాదేవి, కౌసల్య, భాస్కర్‌రావు, లంకా కొండయ్య, ఐసీడీఎస్ సుజాత, జ్యోతికుమార్, పాల్గొన్నారు.

## పాఠశాల గోడ కూలి విద్యార్ధికి గాయాలు

**కల్లూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త**
ఖాన్‌ఖాన్‌పేటలో గల ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్ధి జటావ్ బాలాజీపై మంగళవారం విరామ సమయంలో మరుగుదొడిడ వద్ద మూత్ర విసర్జన చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు గోడ కూలి పడటంతో తీవ్రగాయాలయ్యాయి. విద్యార్థులు, ఉపాధ్యాయుల అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.




# ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

*జూలూరుపాడు, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*



ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ప్రజాపంథ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణ సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం జూలూరుపాడు మండలం అన్నారుపాడు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ గుమ్మడి నర్సయ్య అధ్యక్షతన నర్విహజంచారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం రెండు కూడా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను గాలికొదిలి ప్రజా సమస్యలను పక్కనపెట్టి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప ప్రజా సమస్యలు పరిష్కరించడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాయల చంద్రశేఖర్, చంద్రా అరుణ, ముద్దా బిక్షం, జాటోత్ కృష్ణ, అమర్లపూడి రాము, ప్రభాకర్, గౌస్, బానోత్ ధర్మ పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణ ముప్పు నుంచి సింగరేణిని రక్షించుకోవాలి

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*



ప్రైవేటీకరణ ముప్పు నుంచి సింగరేణి సంస్థను రక్షించుకునేందుకు కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం బ్రాంచి కార్యదిర్శ వీరస్వామి పిలుపునిచ్చారు. కేరళ రాష్ట్రం అల్లపూజలో జరుగుతున్న ఏఐటీయూసీ జాతీయ మహాసభలకు కొత్తగూడెం ఏరియా నుంచి వర్కర్స్ యూనియన్ ప్రతినిధిగా పాల్గొని ఆయన మాట్లాడారు. జాతీయ మహాసభలో బొగ్గగనుల ప్రైవేటీకరణ, 11వ వేతన ఒప్పందం జాప్యంపై సుధీర్ఘ చర్చ జరిగిందని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇతర ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు సుధీర్ఘ చరిత్ర ఉన్న సింగరేణి సంస్థను పరిగణలోకి తీసుకోకుండా అదానీ, అంబానీ లాంటి కార్పోరేట్లకు బొగ్గు బ్లాకులను కట్టబెడుతున్నాడని, దీన్ని సమిష్టిగా తిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ తరపున ఏఐటీయూసీ జాతీయ మహాసభలకు వివిధ ఏరియాల రనుంచి 13 మంది ప్రతినిధులు పాల్గొన్నట్లు తెలిపారు.

# మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో విద్యార్థి ప్రతిభ

*పాల్వంచ, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*



జిల్లాస్థాయి గణిత టాలెంట్ టెస్టులో పాల్వంచలోని బొల్లోరిగూడెం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి సందీప్ ప్రథమ బహుమతిని సేఆధజంచాడు. ఇంగ్లీష్ మీడియం విభాగంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచి పాఠశాల సత్తాని మరొకసారి రాష్ట్రస్థాయికి తీసుకొని వెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రాజమొగిలి, ఉపాధ్యాయులు కరుణ, సిబ్బంది విద్యార్థి సందీప్‌ను సన్మానించారు.

# ప్రతిపక్షాల విమర్శలకు నియోజకవర్గ అభివృద్దే నా సమాధానం: ఎమ్మెల్యే

*సుజాతనగర్, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*



ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి సమాధానంగా చూపిస్తున్నానని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని వేపలగడ్డ, నాయకులగూడెం గ్రామాల్లో సుమారు రూ.55 లక్షల అభివృద్ధి పనులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పట్టణాలకు ధీటుగా గ్రామాలను అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌వో సునీల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ వండె హనుమంతరావు, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, ఎంపీటీసీలు బత్తుల మానస, పెద్దమళ్ల శోభారాణి, మూడ్ గణేష్, సర్పంచ్‌లు సీక కృష్ణవేణి, కృష్ణచైతన్య, గరిక సాంబయ్య, రాందాస్, ఉప సర్పంచ్ సరిత, రైతు సమన్వయ కమిటీ సభ్యులు భాగం మోహన్‌రావు, డైరెక్టర్లు బోడా హరి, అమృతరావు, నెహ్రూ నాయక్‌లు పాల్గొన్నారు.

# పట్టుబడ్డ చోరులు

## - ఖమ్మం టూటౌన్ పోలీసులకు అప్పగించనున్న కొత్తగూడెం పోలీసులు

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*






కారుని చోరీ చేసి తప్పించుకున్న చోరులు ఎట్టకేలకు పోలీసుల చేతికి చిక్కారు. ఖమ్మంలోని మామిళ్లగూడెంలో ఓ ఇంట్లో పూజలు చేస్తామని నమ్మబలికించి రూ.35 వేలు నగదుతో పాటు 5 తులాల బంగారం తీసుకొని పారిపోయారు. దీంతో సదరు వ్యక్తులు వచ్చిన కారు ఫోటోను తీసిన



బాధితులు సోషల్ మీడియాలో ఈ విషయాన్ని తెలిపారు. దీంతో సోషల్ మీడియాలో ఈ వార్త దావానంలా వ్యాపించింది. ఎవరు గుర్తుపట్టకుండా ఉండేందుకు వారు స్వామిజీ వేషం వేసుకున్నారు. దీంతో పోలీసులు అలెర్ట్ అయ్యారు. ఇందులో భాగంగా కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లో మాటువేసిన కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు. అయితే మొత్తం ముగ్గురు ఉండగా వారిలో ఒకడు తప్పించుకున్నాడు. ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారిని ఖమ్మం టూటౌన్ పోలీసులకు వారిని అప్పగించనున్నారు.

# రాజ మల్లయ్య ఆశయాలను కొనసాగించాలి

*పాల్వంచ, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*

రాజమల్లయ్య ఆశయాలను కొనసాగించాలని కుమ్మరి సంఘం జిల్లా అద్యక్షుడు బాడిశ శంకర్‌రావు అన్నారు. పాల్వంచలోని కుమ్మరి సంఘం కార్యాలయంలో జిల్లా పాల్వంచ జిల్లా కుమ్మరి సంఘం కార్యాలయంలో తెలంగాణ కుమ్మరి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు నడికుడి జయంతిరావు ఆదేశాలతో బడిష శంకర్‌రావు అధ్యక్షతన మంగళవారం రాజమల్లయ్య ద్వితీయ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం అభివృద్ధికి అహర్నిశలు పాటుపడిన రాజమల్లయ్య అకాల మృతి కుమ్మరి సంఘానికి తీరనిలోటన్నారు ఆయన చూపిన దారిలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెల ఉషారాణి, వెంకట్రావ్, రేణుక, బాలకృష్ణ, కౌరంపల్లి రాంమోహన్‌రావులు పాల్గొన్నారు.

# బహిరంగ విజయవంతం చేయాలని పాల్వంచలో భారీ బైక్ ర్యాలీ

*పాల్వంచ, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*



తెలుగుదేశం పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కల్యాణ లక్ష్మీపతి ఆధ్వర్యంలో బుధవారం జరిగే చంద్రబాబు నాయుడు బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ పాల్వంచ పట్టణంలో మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ బాధ్యుడు కాపా కృష్ణమోహన్, వీరమాచినేని రత్నాకర్, వెంకటేశ్వర్లు, జీవీకే మూర్తి, సాంబమూర్తిగౌడ్‌లు పార్టీ జెండా ఊపి భారీ ర్యాలీని కదిలించారు. పట్టణ పురవీధుల్లో ఈ ర్యాలీ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్లముడి పూర్ణచంద్ర, వీరమాచినేని నరేష్, అత్తిమల్ల శ్రీకాంత్, శ్రీనివాసరావు, పగిడాల వెంకన్న, ఎలవర్తి అప్పారావు, కత్తి శ్రీనివాసరావు, వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, పటాస్ చంద్రశేఖర్, బానోత్ వీరన్న, గడ్డం ఆదిబాబు, రంగారావు, నాగరాజు, పొందూరు నర్సారావు, మెడిటేషన్ సూపర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో కుక్కల స్వైర విహారం

## -పట్టించుకోని గ్రామ పరిపాలకులు

## -భయపడుతూ ప్రయాణం సాగింపు

*రేగొండ, డిసెంబర్ 20, ప్రభాతవార్త*



గ్రామాలలో ఎక్కడ చూసినా కుక్కలు స్వైర విహారం చేస్తూ గ్రామస్థులపై విరుచుకబడుతున్నాయని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు ఒక్కొక్క గ్రామానికి వందలాది కుక్కలకు పైబడే ఉన్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు. కుక్కలు ద్విచక్ర వాహనదారులకు, బాటసారులకు, వాహనాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడి వాహనాలు బోల్తా పడాల్సిన పరిస్థితి ఎదురవుతుందనీ, గ్రామంలో ఏఒక్క సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోకుండా ఉంటున్నారే తప్పా అనేకసార్లు గ్రామాలలో గ్రామ సర్పంచ్‌లకు మొరపెట్టుకున్న ఎలాంటి ఫలితం లేకుండా పోతుందని వాపోతున్నారు. ఇటీవల నిజాంపల్లి గ్రామంలో రామాలయం గుడి ముందర కుక్కల దాడికి కాంగ్రెస్ సీనీయర్ నాయకులు లక్కర్స్ మల్లయ్య గాయపడి ఇబ్బందిని ఎదుర్కోంటున్నారని, ఇలా ప్రతి గ్రామంలో కూడా అనేక కుక్కలు వీధుల వెంట తిరుగుతూ కుక్కకాటుకు బలై పోవాల్సిన పరిస్థితి ఎదురవుతుందరి వాపోతున్నారు.

# ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**- విలేఖరుల సమావేశంలో**

**డైరెక్టర్ చంద్రశేఖర్**

*కొత్తగూడెం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*

ఈ నెల 23వ తేదీన జరిగే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సింగరేణి డైరెక్టర్ (పా) చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం హెడ్డాఫీస్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రాష్ట్రంతో పాటు దేశానికి వెలుగులు ఇచ్చే సింగరేణి సంస్థ రాష్ట్ర ప్రగతిలో కీలకపాత్ర పోషిస్తూ ప్రత్యక్షంగా, పరోక్షంగా




లక్షలాది కుటుంబాలకు జీవనోపాది కలిగిస్తుందని, పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలకే తలమానికంగా నిలిచి 134 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన సంస్థ మన సింగరేణి అని అన్నారు. 11 ఏరియాల్లో వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం జరిగే వేడుకలను సీఎండీ శ్రీధర్ ప్రారంభించి పతాకావిష్కరణ చేస్తారని, స్టాల్స్ ను పరిశీలిస్తారన్నారు. సాయంత్రం జరిగే సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్‌లు బసవయ్య, ఆనందరావు, కుమార్‌రెడ్డి, డీజీఎం పర్సనల్ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.




## యువత చెడు మార్గాలను విడనాడాలి

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*



యువత చెడు మార్గాలను విడనాడాలని లక్ష్మీదేవిపల్లి ఎస్సై ప్రవీణ్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో యువతకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చెడు వ్యసనాలు మనిషికి ఎంతో ఇబ్బందికరంగా ఉంటాయని, శరీరాన్ని కుంగదీస్తాయని, అటువంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వివిధ రకాల మత్తునిచ్చే పదార్థాలను విద్యార్థులు విడనాడాలని కోరారు.

## పేకాటస్థావరంపై ఎస్సై దాడి

*చుంచుపల్లి, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*



మండలంలోని మద్దు కూరు గ్రామ శివారు మామిడి తోటలో పే కాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో మంగళవారం ఎస్సై విజయలక్ష్మి తమ సిబ్బందితో మెరుపుదాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని నాలుగు మోటార్ సైకిళ్లను, నగదు రూ.4100 స్వాధీనం చేసుకున్నారు. ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విజయలక్ష్మి చెప్పారు. మండలంలోని కోడిపందాలు కానీ పేకాట ఆడుతున్నట్లు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాంటి వారిపై కేసులు నమోదు చేసి కటకటాల పాలు చేస్తామన్నారు.

## పోలీసు నియామకాల నిబంధనలు మార్చాలి

**- లాంగ్‌జంప్ డిస్టెన్స్ తగ్గించాలి**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన**

**కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*



ప్రభుత్వం చేపట్టిన ఎస్సై, కానిస్టేబుల్ నియామకాల్లో భాగంగానిర్వహిస్తున్న ఈవెంట్లలో కఠినంగా వ్యవహరిస్తున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో లాంగ్‌జంప్ 3.8 మీటర్ల నుంచి 4 మీటర్లకు పెంచారని, షాట్‌పుట్ 5.6 మీటర్ల నుంచి 6 మీటర్లకు పెంచారని మండిపడ్డారు. దీంతో అభ్యర్థులు నష్టపోతున్నారని అన్నారు. ఆర్మీలో కూడా లాంగ్‌జంప్ 4 మీటర్లు లేదని, ఎక్కువ మంది హాజరుకాకూడదనే ఇలా చేస్తున్నారని ఆరోపించారు. ఎత్తు కొలిచే సందర్భంలో సాంకేతిక లోపాలతో అభ్యర్థులు నష్టపోతున్నారని, మాన్యువల్‌గానే హైట్ కొలవాలన్నారు. కమ్యూనికేషన్, ఎక్సైజ్ అభ్యర్థులకు మూడు ఈవెంట్లు తప్పనిసరి చేయడం దారుణమన్నారు. ఈ అంశాలపై సమస్యలు చెప్పుకోవడానికి వెళ్లిన అభ్యర్థులను అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో నాగుల రవికుమార్, మాలోత్ వీరు నాయక్, నిరంజన్‌కుమార్, వంగా రవిశంకర్, ఆకుతోట పవన్‌కల్యాణ్‌లు పాల్గొన్నారు.

## అనాథ శరణాలయంలో దుప్పట్లు, రగ్గులు పంపిణీ



*కొత్తగూడెం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*

శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి మంగళశాసనములతో మంగళవారం సాయంత్రం వికాస తరంగిణి కొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో స్నేహలత సంధ్యలత అనాథాశ్రమంలో అనాథ పిల్లలకు, వృద్ధులకు చలి తీవ్రత పెరుగుతున్న సందర్భంగా 68 బ్లాంకెట్లు పంపిణీ చేశారు. సింగరేణి జీఎం పర్సనల్ బసవయ్య పాల్గొని మాట్లాడుతూ... సింగరేణి అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని, సింగరేణిలోని సామాజిక స్పృహ ఉన్న అధికారులు ఎన్నో సంఘ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అందులో భాగంగానే అనాథ ఆశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు ఏదోఒక రూపంలో సింగరేణి అధికారులు సహకారం అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు, కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, లక్ష్మీదేవిపల్లి ఉప సర్పంచ్ రమేష్, రమాదేవి, నాగేశ్వరరావు, వెంకటేశ్వరబాబు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్త ధర్నాలను జయప్రదం చేయండి

*కొత్తగూడెం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*

ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల తహసీల్దార్ కార్యాలయాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట 21న పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. కార్యక్రమం ప్రచారంలో భాగంగా వేర్ హౌస్ గోడౌన్‌లో మంగళవారం జరిగిన ఏఐటీయూసీ హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వరాష్ట్రం



ఏర్పడి ఎనిమిదేళ్లు గడుస్తున్నా నేటికీ పూర్తిస్థాయిలో పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదని అన్నారు. ప్రధానంగా డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, ఆసరా పింఛన్లు, పోడు భూములకు పట్టాలు, రేషన్ కార్డుల పేదల దరిచేరలేదని అన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా జరుగుతున్న ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సివిల్ సప్లయిస్ హమాలీ కార్మికులు వారం రోజులుగా సమ్మె చేస్తుంటే సంబంధిత అధికారులు స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. తక్షణమే కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. తూరుపాటి సారయ్య, వెలిశాల రమణ్య, వెంకన్న, జక్కుల కుమార్, కటం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడామైదానం స్థలాన్ని పరిశీలించిన తహసీల్దార్

*చుంచుపల్లి, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో క్రీడామైదాన పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం స్థానిక తహసీల్దార్ రవికుమార్ మండలంలో పలు పనులను పరిశీలించారు. దామరచర్ల గ్రామపంచాయతీ క్రడా మైదానానికి సీతాయిగూడెం వెళ్లే రోడ్డు వెంట ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ స్థలాన్ని క్రీడామైదానం కోసం అప్పజెప్పాలని అధికారులకు ఆదేశించారు. సర్వే అధికారులతో సర్వే చేయించి క్రీడా మైదానం కొలతలు సంబంధిత టీపీలతో మార్క్ చేయించి గ్రామ పంచాయతీ అధికారులకు అప్పజెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ముత్తయ్య, వీఆర్ఏలు ఉన్నారు.

## గ్రామసభలో గందరగోళం

*చుంచుపల్లి, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*



మండలంలోని తిప్పనపల్లి గ్రామ పంచాయతీలో మంగళవారం పంచాయతీ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్ అధ్యక్షతన జరిగిన గ్రామసభ గందరగోళంగా ముగిసింది. గ్రామంలో నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లను లబ్దిదారుల ఎంపిక చేస్తున్న క్రమంలో పలువురు అర్హులైన తమకు ఇళ్లు రాలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తమకు లిఖిత పూర్వకంగా ధరఖాస్తు చేసుకుంటే పరిశీలిస్తామంటూ చెప్పినా వినకపోవడంతో చేసేది ఏమీ లేక ఎంపిక చేసేందుకు వచ్చిన తహసీల్దార్ రవికుమార్, ఆర్ఐ ముత్తయ్యలు అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో డబుల్‌బెడ్‌రూం ఇళ్లలో తమ పేర్లు వస్తాయని ఆశతో వచ్చిన వారు నిరాశతో వెనుదిరిగారు.

## హైయెస్ట్ ప్రొడక్షన్ తీసిన పీవీకే5 గనికి బెస్ట్ మెషిన్ మైనింగ్ యూనిట్ అవార్డు ప్రకటించాలి

*కొత్తగూడెం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*

పీవీకేగని 2021-22 సంవత్సరంలో మెషిన్ మైనింగ్ పెర్ఫార్మెన్స్‌లో హైయెస్ట్ ప్రొడెక్షన్ తీయడం జరిగిందని, కానీ హైయెస్ట్ మెషిన్ మైనింగ్ అవార్డుకు పీవీకే5 గనిని ఎంపిక చేయకుండా జీడీకే 11 ఇంక్లైన్ ఎంపిక చేయడం అనేది కొత్తగూడెం ఏరియాను నిర్లక్ష్యం చేసి తీవ్ర అన్యాయం చేయడం జరిగింది. ఈ విషయమై టీబీజీకేఎస్ యూనియన్ ద్వారా పీవీకే 5 అండర్ గ్రౌండ్ ఏజెంట్ బి.రవీందర్‌ను కలిసి టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో మెమోరాండం అందించి చర్చించారు. ఏరియా జీఎం రమేష్ దృష్టికి కూడా తీసుకుపోయారు. వారు వెంటనే స్పందించి పీవీకే 5కి జరిగిన అన్యాయాన్ని కార్పొరేట్ సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిలక రాజయ్య, నటరాజ్, గడప రాజయ్య, ఉపేందర్, సాల్మన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# అమాయకులను టార్గెట్ చేస్తూ..ఆన్‌లైన్ మోసాలు..

- రుణాలు తీసుకోక పోయిన నిత్యం కాల్స్ చేస్తూ
- సైబర్ నేరగాళ్ల వేధింపులు
- పోలీసులు అవగాహన కల్పిస్తున్న ఆగని మోసాలు



*మణుగూరు రూరల్,డిసెంబర్ 20 ప్రభాతవార్త:*

టెక్నాలజీని మిస్ యూస్ చేస్తూ..ఈజీ మనీకి అలవాటు పడిన కేటుగాళ్లు అమాయకులను ఇట్టే మోసం చేస్తున్నారు. స్మార్ట్‌ఫోన్ వాడకం ఎక్కువ కావడంతో నిత్యం ఏదో ఒకయాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం లేదంటే ఉద్యోగం కోసం ఆన్‌లైన్‌లో వెతకటం చేస్తుండడంతో అలాంటి వారిని బురిడి కొట్టించేందుకు సైబర్ నేరగాళ్లు సిద్దంగా ఉంటున్నారు. ప్రజల అమాయకత్వం,అత్యాశను ఆసరాగా చేసుకుంటున్న సైబర్ నేరగాళ్లు రోజుకో రకంగా దోచుకుంటున్నారు. ఇది ఇలా ఉంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన ఓ మధ్యతరగతి వ్యక్తి ఏలోన్ యాప్స్‌లో రుణం తీసుకోక పోయిన తన అకౌంట్లో మనీ జమ అయా ్యయని తనకు అనుమానం రావడంతో ఆ డబ్బులను తాను వాడలేదని ప్రభాతవార్తకు తెలిపాడు. తనకు ఏ సంబంధం లేక పోయిన గత వారం నుండి కొంతమంది ఫోన్‌కాల్ చేస్తూ..తీసుకున్న లోన్‌కు వడ్డీ అసలు చెల్లించాలని నరకయాతన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.నేను అడగకుండానే మీరే మనీ వేశారుగా..ఏలా వేశారో అలాగే తీసుకోండి అని సమాధానం చెప్పిన పట్టించుకోకుండా తన పూర్తి వివరాలు తెలపాలని లేక పోతే నీ సంగతి చూస్తామంటూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారని భాధితుడు వాపోతున్నాడు. పోలీసులు నిత్యం ఫేక్ యాప్స్ విషయంలో జాగ్రత్త వహించాలని,అనధికార యాప్స్ ఉపయోగించ కూడదని అవగాహన కల్పిస్తున్న సైబర్ నేరగాళ్లు మాత్రం కొత్త కొత్త మార్గాల్లో ప్రజల డబ్బును మాయం చేస్తున్నారు. ఏ యాప్ డౌన్‌లోడ్ చేయకపోయిన ప్రతి రోజు ఏదో ఒక నంబర్ నుండి కాల్ చేస్తూ వేధిస్తున్న ప్రవేట్ లోన్‌యాప్ నిరా ్వహకుల ఆగడాలను, అరాచకాలను, బలవంతపు వసూళ్లను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

### -మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్20:*



క్రీడలతో మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడుతాయని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలం గుట్ట మల్లారం గ్రామం శ్రీ విజ్ఞాన్ స్కూల్‌లో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీడల్లో పాల్గొని క్రీడా స్ఫూర్తి చాటిచెప్పాలన్నారు. అనంతరం నేషనల్ ఓపెన్ కరాటే ఛాపింయన్‌షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ సాంబశివరెడ్డి, డైరెక్టర్ సురేష్, ఇంచార్జి దుర్గాదేవి, మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, సర్పంచ్ కారం ముత్తయ్య, ఉప సర్పంచ్ పుచ్చకాయల శంకర్, ఎంపీటీసీ బాబు రావు, పద్దం శ్రీనివాస్, గుర్రం సృజన్, పీఈటీ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తూకంలో మోసం జరుగుతుందని రైతుల ఆందోళన

*అశ్వాపురం,డిసెంబర్20,ప్రభాతవార్త.*

అశ్వాపురం ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం ఆధ్వర్యంలో సీతారామపురంలో నిర్వహిస్తున్న ధాన్యం కొలుగోలు కేంద్రంలో ధాన్యం తూకంలో మోసం జరుగుతుందని మంగళవారం రైతులు మణుగూరు-కొత్తగూడెం ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.సోమవారం లక్ష్మీపురం రైస్‌మిల్లుకు ఎగుమతిచేసిన లారీలో ఎనిమిది మంది రైతులకు చెందిన 14క్వింటాళ్ళ ధాన్యం అధికంగా వెళ్ళిందని,ఈ రకంగా కొనుగోలు కేంద్రం ప్రారంభం నుండి రైతులం మోసపోతున్నామని ఆగ్రహం వ్యక్తంచేశారు.తహశీల్దార్ వి సురేష్‌కుమార్, సంఘం సీఈఓ వెంకటేశ్వర్లు రైస్‌మిల్‌కు వెళ్ళి వివరాలు సేకరించారు. ఎలక్ట్రానిక్ మిషన్ పూర్తిస్థాయిలో చార్జింగ్ లేకపోయినా,అధికభారం పడినా తూకంలో తప్పిదం జరుగుతుందని,మిషన్ కొనుగోలు కేంద్రానికి అప్పగించినపుడు పరీక్షించి అందజేశామని బూర్గంపాడు మార్కెట్ కమిటి సభ్యులు తెలిపారు.40కిలోల ఒక్కోబస్తాకు రెండు కిలోల ధాన్యం అధికంగా వెళ్ళినట్లు వాటికి డబ్బులు చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



## గౌరవరంలో క్రీడాప్రాంగణం ప్రారంభం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*




మండల పరిధిలోని గౌరవరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్మించిన క్రీడాప్రాంగణాన్ని ఎంపీపీ రేసులక్ష్మి, స్థానిక సర్పంచ్ సోడి జ్యోతిలు శుక్రవారం ప్రారంభించారు. సుమారు రూ.4లక్షల నిధులతో ఈ క్రీడాప్రాంగణాన్ని నిర్మించారు. పంచాయతీ పరిధిలో ఉన్న యువకులకు ఈ క్రీడాప్రాంగణం ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీపీ రేసులక్ష్మి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, పలువురు వార్డు సభ్యులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామాలయంలో నిర్వహించే పనుల టెండర్లను, వేలంపాట వాయిదా

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో నిర్వహించే పనులకై వేయు టెండర్లను, వేలంపాటలను అనివార్య కారణముల వలన వాయిదా వేయడం జరిగిందని సహాయ కార్యనిర్వహణాధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. తదుపరి తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు.

## కార్పోరేట్ ఏరియాలోని మహిళలకు ఆటల పోటీలు

*కొత్తగూడెం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:*

సింగరేణి దినోత్సవం 2022ను పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం కొత్తగూడెం సింగరేణి హైస్కూల్ ఆవరణ కార్పోరేట్ ఏరియాలోని మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. బాంబ్ ఇన్ సిటీ, మ్యూజికల్ చైర్, పాసింగ్ బాల్ లాంటి ఆటల పోటలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న జీఎం పర్సనల్ బసవయ్య మాట్లాడుతూ... కార్పోరేట్ ఏరియా ప్రకాశం స్టేడియంలో 23వ తేదీన జరిగే సింగరేణి డే వేడుకల సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విజేతలైన వారికి ప్రధాన వేడుకల్లో బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు, సీనియర్ పీవోలు గట్టుస్వామి, శివకుమార్, సేవా సెక్రటరీ మునీలా, షరీఫ్, సుజాత, మీనాకుమారి, రాజేశ్వరి, బిందు తదితరులు పాల్గొన్నారు.



## వ్య.కా.స రాష్ట్ర మహా సభలు జయప్రదం చేయాలి

### -సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్20:*

ఈ నెల 29 నుంచి 31 తేదీ వరకు ఖమ్మంలో జరగనున్న రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం 3వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక శ్రామిక భవన్ నందు నిర్వహించిన పినపాక నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ మహా సభలకు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ముఖ్య అతిధిగా పాల్గొంటున్నారన్నారు. 10 వేల మంది ఎర్ర చీరలతో మహిళలు, 15 మంది రెడ్ షర్ట్ వాలంటీర్లతో మార్చ్ ఫాస్టు ప్రదర్శన ఉంటుందన్నారు. లక్ష మంది జనాభతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. ఈ నెల 29న ఖమ్మంలో జరగనున్న బహిరంగ సభకు లక్షలాదిగా తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, మండల సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, నిమ్మల వెంకన్న, కొడిశాల రాములు, కొమురం కాంతారావు, పాయం నర్సింహారావు, మోకాళ్ల రమేష్, బొల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పొదెం వీరయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు పొదెం వీరయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకొమని మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రశ్నలు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. జిల్లా ఐఎన్టియుసి నాయకులు శంకర్ నాయక్ వీరయ్యపై కాంగ్రెస్ అధిష్టానం ముందు చులకన చేసే విధంగా మాట్లాడడం సరికాదని మాటలను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. పినపాక నియోజకవర్గంలో తనకు ఎవరు అండగా ఉన్నారో తెలుసని మరోసారి మచ్చలేని నాయకునిపై అవాక్కులు చవాక్కులు మాట్లాడొద్దని హితవుపలికారు. అధిష్టానం దృష్టిలో వీరయ్యకు మంచిపేరు ఉందని శంకర్‌నాయక్ లాంటి వాళ్లు ఎవరెన్ని చెప్పిన పట్టించుకోరని వారు గుర్తించాలని అన్నారు. ఇకనైనా తమ మాటలు ఉపసంహరించకొని ఐక్యంగా పార్టీ అభివృద్ధికి సహకరించాలని రాబోయే ఎన్నికల్లో ముఖ్యంగా పోరాడి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు దుర్గంపూడి కృష్ణారెడ్డి, బెల్లంకొండ వాసుదేవరావు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, సారపాక పట్టణ అధ్యక్షులు ఎల్లంకి రాము, ఎస్టీ సెల్ నాయకులు నూనె సురేస్, మహిళా మండల ప్రధాన కార్యదర్శి భూక్య సుగుణ, మండల నాయకులు కనితి కృష్ణ, మండల సీనియర్ నాయకులు చోటే తదితరులు పాల్గొన్నారు.



# సృజనాత్మకతకు అద్దం పట్టిన స్మార్ట్ కిడ్జ్ ఇన్ స్పైర్-2022

**ఇన్‌స్పైర్‌ను ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు**




ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 20, ప్రభాతవార్త : అణువు నుండి అంతరిక్షం దాకా అన్ని అంశాలను ప్రదర్శించి నగరంలోని "స్మార్ట్ కిడ్జ్" పాఠశాల చిన్నారులు తమ సృజనాత్మకతను నిరూపించుకున్నారు. ఉత్సాహంగా సాగిన ఇన్ స్పైర్ 2022ను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. చిన్నారుల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించి వారి నుండి ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా రోడ్ సేఫ్టీ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు పాటించవల్సిన జాగ్రత్తలను అదేవిధంగా పర్యావరణాన్ని కాపాడే దిశగా జాగ్రత్తలు, భాగ్యతలను గుర్తు చేస్తూ, రవాణా మార్గం, వాయు మార్గం, జలమార్గం, పవర్ ప్లాంట్ ప్రాజెక్టులు, సౌరశక్తి, సోలార్ విదునయత్ ఉపయోగాలు ఇంధన ఉత్పత్తి దాని ద్వారా జరిగే ప్రయోజనాలు, సేంద్రియ వ్యవసాయంపై అవగాహన, దాని ప్రయోగాలు, ప్రస్తుతం నడుసునతనన ఇంటర్‌నెట్ టెక్నాలజీ యొక్క ఉపయోగాలు తగు జాగ్రత్తలను పాటించడం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యార్థులు చక్కగా వివరించారు. అదే విధంగా రాజ్యాంగం దాని హక్కులు, బాధ్యతలు, పార్లమెంట్ భవనం, ఫ్రూట్, వెజిటబుల్స్ ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు మాట్లాడుతూ..... చిన్నపాటి నుండే విజ్ఞానం, ఆలోచన శైలి, జ్ఞానం పెరగాలంటే ఇలాంటి ఇన్‌స్పైర్‌లు విద్యార్థులకు చాలా అవసరమని, దానికి అనుగుణంగా పాఠశాల యాజమాన్యం, ఇలాంటి ఇన్‌స్పైర్ కార్యక్రమాలను నిర్వహించడం చాలా అభినందనీయమని ఆయన అన్నారు. ఎంతో జ్ఞానంతో ముందుచూపుతో వారి జ్ఞానంతో చిరుప్రాయంలోనే వారి ఆలోచనను ప్రదర్శన రూపంలో నిలపటం పట్ల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ..... విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసమే తాము ప్రతి సంవత్సరం ఇన్‌స్పైర్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నామని చదువుతో పాటు వారి ఆలోచన శైలి వారి ఆలోచన విధానం తదితర అంశాలతో కూడిన ప్రదర్శన విద్యర్థులు నిర్వహించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యాల సంఘం జిల్లా అధ్యక్షులు బి రామచంద్రరావు, కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్, టూ టౌన్ సీఐ శ్రీధర్, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నేటి నుంచి కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లు..!

- కొత్తగూడెం జిల్లాలో అవసరమయ్యే 16 వేల కిట్లును సమకూర్చిన అధికారులు
- నేడు లాంఛనంగా ప్రారంభించనున్న మంత్రి పువ్వాడ అజయ్



కొత్తగూడెం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త: తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మరో అద్భుత పథకం ప్రవేశపెట్టింది. మాతాశిశు సంరక్షణకు పెద్దపీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం మరో విప్లవాత్మక పథకానికిశ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో ఇప్పటికే ప్రారంభించిన కేసీఆర్ కిట్ సూపర్‌హిట్ కాగా... ఇదే స్పూర్తితో కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లకు రూపకల్పన చేసింది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు బుధవారం నుంచి 9 జిల్లాల్లో కిట్లు పంపిణీ చేసేందుకు ఇప్పటికే అన్ని ఏరాప్టట్లు పూర్తి చేయడం జరిగింది. రూ.50 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లాల్లోని గర్భిణీలకు పంపిణీ చేసేందుకు సిద్దమైంది ప్రభుత్వం. గర్భిణీలకు వరంగా మరో అద్భుతమైన పథకం కామారెడ్డినుంచి వర్చువల్ వైద్య ఆరోగ్యశాఖా మంత్రి హరీష్‌రావు ప్రారంభించనున్నారు. జిల్లా కేంద్రంలోని రామవరంలో ఉదయం 11 గంటలకు మాతాశిశు కేంద్రంలో రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ లాంగఛనంగా కిట్లు పంపిణీ చేయనున్నారు. ఇందుకోసం అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు., జిల్లాకు అవసరమయ్యే 16,898 న్యూట్రిషన్ కిట్లను అధికారులు సిద్ధం చేశారు.

## సెయింట్ మేరీస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు

కార్పొరేషన్ ప్రభాతవార్త: నగరంలో సెయింట్ మేరీస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఏసుక్రీస్తు గొప్పతనాన్ని వివరించారు. విద్యార్థినీ విద్యార్థులపై ఏసుక్రీస్తు ఆశీర్వాదాలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మారావు విజయ అయ్యగారు, కాలేజ్ హోస్ట్, ఎఫ్ఎస్టేర్, స్వరూపరాణి, ప్రభాకర్, విశ్వన్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.



## నేడు ఖమ్మంలో చంద్రబాబు బహిరంగ సభ

**టీడీపీ శ్రేణులు భారీగా తరలిరండి**

**విలేకరుల సమావేశంలో టీడీపీ నేతలు**



ఖమ్మం ప్రభాతవార్త : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొనే బహిరంగ సభలో టీడీపీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథం , కాసాని చంద్రబోస్ అన్నారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలోఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ..టీడీపీ విజయశంకారావం సభను విజయవంతం చేయాలని వారు కోరారు. నేడు సాయంత్రం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగే సభకు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు పాల్గొంటున్నారని టీడీపీ శ్రేణులు అధిక మంది పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూణ, కేతినేని హరీష్, సీతయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ పార్టీలో భారీగా ఆటో కార్మికుల చేరిక



ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 20, ప్రభాతవార్త : రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ క్యాంప్ ఆఫీసులో బీఆర్ఎస్‌కెవి ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 60మంది వెంకటాయపాలెం గ్రామం ఆటో కార్మికులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి పీఏ చిరుమామిళ్ళ కిరణ్, బీఆర్ఎస్‌కెవి రాష్ట్ర కార్యదర్శి అండ్ టీఎటియు జిల్లా అధ్యక్షుడు పాల్వంచ కృష్ణ, బీఆర్ఎస్‌కెవి జిల్లా అధ్యక్షులు ఎండీవై పాషాలు పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఆటో కాఇర్మకులకు కేసీఆర్ ప్రభుత్వం రూ. 5లక్షల ప్రమాధ భీమా, రోడ్ ట్యాక్స్ రద్దు చేయడం జరిగిందని, అలాగే ఖమ్మం జిల్లాలో ఉన్న ఆటో కార్మికులకు అండగా మన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అండదండలు ఉంటాయని వారు తెలిపారు. వారికి బీఆర్ఎస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీటీయు నగర అధ్యక్షులు వేమా సెల్వరాజ్, నగర ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ గుప్తా, ఉపాధ్యక్షులు మేష ఆంజనేయులు, చౌదరి, నాయుడు, గోపి, శ్రీను, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## భూ సేకరణ ప్రక్రియను అన్ని జాగ్రత్తలు పాటిస్తూ చేయాలి: కలెక్టర్

కొత్తగూడెం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త:



భూ సేకరణ ప్రక్రియను అన్ని జాగ్రత్తలు పాటిస్తూ చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూ సేకరణ ప్రక్రియపై భూ సేకరణ ఓఎస్డీ మనోహర్‌తో కలిసి రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అథారిటీకి రికమండ్ చేసిన భూ రైతులకు బ్యాంకు ఖాతా వివరాలు పంపాలని సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. తదుపరి ఉత్తర ప్రత్యుత్తరాలు అథారిటీ నుంచి మాత్రమే జరుగుతాయని, నోటీసులో స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఎస్ఈలు వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీవోలు స్వర్ణలత, రత్నకల్యాణిలు పాల్గొన్నారు.

## నేడు మంత్రి పువ్వాడ పర్యటన

కొత్తగూడెం, డిసెంబర్ 20 - ప్రభాతవార్త: జిల్లాలో బుధవారం నాడు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పర్యటించనున్నారు. ఉదయం ఖమ్మం నుంచి కొత్తగూడెం చేరుకొని రామవరం మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను ప్రారంభిస్తారు. అనంతరం కలెక్టరేట్‌లో కలెక్టర్ అనుదీప్ అధ్యక్షతన అధికారులతో సమీక్షించనున్నారు.




# ఎమ్మెల్యే పొదెం వీరయ్య జోలికి వస్తే ఊరుకోం

## -పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ డాక్టర్ చందా సంతోష్‌కుమార్



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్20: భద్రాచలం ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య పేరు పలికే అర్హత కూడా డాక్టర్ శంకర్‌నాయక్‌కు లేదని, ఎవరైనా సరే పొదెం వీరయ్య జోలికి వస్తే ఊరుకోం అని టీపీసీసీ సభ్యులు, పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ డాక్టర్ చందా సంతోష్‌కుమార్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీనన అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నిస్వార్థం, నిబద్ధత, నిజాయితీతో పని చేసే ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకు వచ్చారని, కాంగ్రెస్ పార్టీలో పుట్టి, కాంగ్రెస్ పార్టీలో పెరిగి కాంగ్రెస్‌లోనే కొనసాగుతున్న గొప్ప వ్యక్తి ఎమ్మెల్యే పొదెం వీరయ్య అని అన్నారు. ఈ పార్టీ, ఆ పార్టీ అంటూ మారే వాళ్ల విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. కొందరి వ్యవహారం దొంగే దొంగ దొంగ అన్న చందంగా ఉందని అన్నారు. బొమ్మ తుపాకితో దందాలు, అధికార పార్టీ అధ్యక్షుడితో మంతనాలు చేసే వారి చిట్టాలు బయట పెడుతామన్నారు. కాంగ్రెస్ పార్టీని డిస్టబ్ చేయాలని, బ్లాక్ మేయిల్ రాజకీయాలు చేసే కోవర్టు ముఠాకు తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. అనవరసంగా నోరు జారితే ఊరుకునేదే లేదని, నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. జిల్లాలో 5 నియోజకవర్గాల్లో డీసీసీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని గెలుపు ఖాయం అన్నారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గ కో ఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం సుధాకర్‌రెడ్డి, యువజన ఉపాధ్యక్షులు కొర్స ఆనంద్, పినపాక, కరకగూడెం మండలాల అధ్యక్షులు గొడిశాల రామనాథం, సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, కొమురం రాంమూర్తి, కూరపాటి సౌజన్య, భూగినేని వరలక్ష్మీ, సాదినేని గోవర్ధన్, పొనుగోటి చందర్‌రావు, శివ, లక్ష్మీనారాయణ, సయ్యద్ ఉమర్, అచ్చ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యం కోసం ఆర్థిక సాయం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్20:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకే ఓసీ-2 మేయింటనెన్స్ షెక్షన్ కార్మికులు ఇల్లందుకు చెందిన చిన్నారి సంధ్య వైద్య ఖర్చుల నిమిత్తం రూ.19వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీ.రాజారావు, పీ.నారాయణ, అబ్దుల్ రవూఫ్, రాజేశ్వరరావు, నిట్టా జీవరత్నం, దీపక్, అన్వర్‌పాషా, శివరావు, ఇసాక్, ఎ.నరేష్, ఎల్.నవీన్, జీ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలే జీవరాశికి మూలం

### -గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షులు వెంకటపుల్లయ్య

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్20:




మొక్కలే జీవరాశికి మూలం అని, ప్రకృతి సమతుల్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలందరూ భాగస్వాములై మొక్కలు విరివిరిగా నాటాలని గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షులు వెంకటపుల్లయ్య అన్నారు. ఆయన మంళవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జిల్లా గెజిటెట్ ఆఫీసర్స్ సమావేశంలో పాల్గొని ఆఫీసర్స్ మధ్య సమన్వయానికి వివిధ ఉద్యోగ సంఘాల మధ్య సమన్వయానికి ఏ విధంగా కృషి చేయాలనే అంశంపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు పుట్టిన రోజు, పెళ్లి రోజు గుర్తుగా మొక్కలు నాటాలన్నారు. ప్లాస్టిక్ కవర్‌లను తొలగిస్తూ జూట్ బ్యాగ్‌లను వినియోగించాలన్నారు. తొలుత ఆయన కళాశాల ఆవరణలో మొక్కలు నాటి అధ్యాపకులకు జూట్ బ్యాగ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, ఉపాధ్యక్షురాలు కనకదుర్గ, కార్యదర్శి బి.శ్రీనివాస్, లక్ష్మీ, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ క్లీనింగ్ కార్మికులను సెమి స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్20:

సింగరేణి వ్యాప్తంగా పని చేస్తున్న బెల్ట్ క్లీనింగ్ కాంట్రాక్టు కార్మికులను సెమి స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం కొండాపురం సీఎస్‌పీ డీజీఎం సురేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు ఆంగోతు మంగిలాల్, సంజీవరావు, వెంకటేశ్వర్లు, కృష్ణ, లక్ష్మీనారాయణ, భద్రయ్య, లింగయ్య, వినోద్, సతీష్, నగేష్, పిచ్చయ్య, నర్సింహారావు, శ్రీను, ఏలియా తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలి

### -మణుగూరులో ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో మహా దీక్ష



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్20: ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మణుగూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మహా దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ కో ఆర్డినేటర్ బోయిళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శీతాకాలం పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టి మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి మాదిగ ఉప కులాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన బీజేపీ ఇప్పటి వరకు చేయలేదన్నారు. ఇసంపల్లి కృష్ణ, కొమ్ము హుస్సేన్, బోయిళ్ల నర్సింహారావు, ఇసుకల కొండయ్య, చిట్యాల రజిత, అర్ర కనకయ్య, బాబురావు, ఆవు నర్సింహారావు, బోయిళ్ల రాజు, మంద కోటేశ్వరరావు, నడిపింటి నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్, రేగా చిత్రపటాలకు పాలాభిషేకం



పినపాక ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు చిత్రపటాలకు మండల పెరిక సంఘం నాయకుడు ఎగ్గాడి శ్రీరాం ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు ఆధ్వర్యంలో బీసీ కులలకు గుర్తింపు ఇవ్వటమే కాకుండా వారి ఆత్మ గౌరవాన్ని గౌరవించి వారికి ప్రత్యేక భవనాలు నిర్మించడం హర్షించదగ్గ విషయం అన్నారు. మణు గూరు కేంద్రంలో పెరిక సంఘం నూతన భవ నానికి రూ.50 లక్షలు మంజూరు చేయడం పట్ల పెరిక సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం నాయకులు కటకం గణేష్, చిట్టి మల్లేష్, బత్తుల నందా, బెడద సురేందర్, అత్తె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేనుసైతం ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్నభోజనం

అశ్వాపురం,డిసెంబర్20,ప్రభాతవార్త.



నేనుసైతం సోషల్ రెస్పాన్స్ బిలిటి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అశ్వాపు రం ప్రభుత ్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని ఎంపీపీ ముత్తినేని సుజాత,ఉపసర్పంచ్ చందూలాల్,గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు రె సోమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు చక్కని క్రమశిక్షణ కలిగివుండాలని అన్నారు. ఈ పథకాన్ని కళాశాల చివరి పనిదినం వరకు కొనసాగిస్తామని సంస్థ నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ దుస్సా సమ్మయ్య,కళాశాల ప్రిన్స్‌పాల్ సత్య ప్రకాష్, సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుకేంద్రంలో ప్రతి గింజను కొనుగోలు చేయాలి



అశ్వాపురం,డిసెంబర్20,ప్రభాతవార్త. మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో 1001రకం ధాన్యం కొనుగోలు చేయాలని,ఒకరైతు గరిష్టంగా రెండులక్షల రూపాయలవరకే ధాన్యం విక్రయించాలనడం సరికాదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి అన్నారు.మంగళవారం ఆయన కాంగ్రెస్ పార్టీ మండలకమిటి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.సీతారామపురం కేంద్రంలో తూకంలో జరిగిన అవకతవకలకు రైతులకు డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.తుమ్మలచెరువు ఆయకట్టు కింద అరవై సంవత్సరాలకు పైబడి ధాన్యం పండిస్తున్నా నేటికీ పట్టాదారు పాసుపుస్తకాలు రాని అన్నదాతలు వందల సంఖ్యలో వున్నారని,ధాన్యం పండించే రైతులకులేని పట్టాదారు పాసు పుస్తకాలు భూమిలేని వారికున్నాయని ఎద్దేవా చేశారు.సేద్యం చేసేవారికి పట్టాదారు పాసు పుస్తకాలు అందజేయాలని,ఎలాంటి ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార ్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య,రాసాల రామయ్య,బొల్లినేని సురేష్,చందా వరప్రసాద్,యాకయ్య,వెంకటేశ్వర్లు రైతులు వెంకటరెడ్డి,వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్లమని అనుచిత వ్యాఖ్యలు సరికాదు

## - వీరయ్యను విమర్శించే స్థాయి లేదు: చీమల

ఇల్లెందు, ప్రభాతవార్త : కాంగ్రెస్‌లో సీనియర్లమని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యను విమర్శించే స్థాయి ఆ నాయకులకు లేదని కాంగ్రెస్ ఇల్లెందు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చీమల వెంకటేశ్వర్లు అన్నారు. జగదాంబ సెంటర్లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దొడ్డా డ్యానియేల్, ఇల్లెందు మండల అధ్యక్షుడు పులి సైదులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో సీనియర్లమం టూ, రోజుకో పార్టీ మారే నాయకులు పొదెం వీరయ్యను విమర్శించే స్థాయి కాదన్నారు. గత ఎన్నికల సమయంలో అప్పటికప్పుడు పార్టీ ఆదేశంతో భద్రాచలం టిక్కెట్ కేటాయిస్తే



నామినేషన్ వేసి గెలిచిన దమ్మున్న నాయకుడని, ములుగులో కూడా గెలిచిన వ్యక్తి అన్నారు. ఆయన అందరిలా అమ్ముడు పోయే వ్యక్తి కాదని, ఆయన నాయకత్వంపై నమ్మకం ఉండటంతోనే జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిని రెండో మారు అప్పటించారని గుర్తు చేశారు. పొదెం నాయకత్వంలో రానున్న ఎన్నికల్లో కూడా జిల్లాలోని ఐదు స్థానాలను రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పనిచేసి గెలిపిస్తామన్నారు. పార్టీ నాయకులు నాయకులుగా వ్యవహరించాలని, కొరియర్లుగా కాదని ఎద్దేవా చేశారు. శంకర్‌నాయక్‌ను పార్టీ ఐఎన్‌టీయూసీ బాధ్యతలు అప్పగిస్తే ఏనాడు ఆయన సంఘ అభివృద్ధికి కృషి చేశారో ప్రజలకు, పార్టీ నాయకులకు తెలపాలన్నారు. ఊరుకోటి, రోజుకోటి ఆస్పత్రులు పెట్టుకొని, పార్టీ నాయకత్వాన్ని విమర్శిస్తే కార్యకర్తలు చూస్తూ ఉండన్నారు. పార్టీ ఇల్లెందు సీటు ఎవరికి ఇచ్చినా తామంతా వెంట ఉండి పార్టీని గెలిపించుకోవడమే లక్ష్యంగా పని చేస్తామని వారన్నారు. మతిస్థిమితం లేని మాటలు మాని పార్టీకి ఉపయోగ పడే పనిచేయాలని స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో సర్పంచి దనసరి స్రవంతి, నాయకులు రాజు, ఎట్టి హరికృష్ణ, జాఫర్, వల్లాల రాజయ్యలు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తిలో ఏరియా ఎప్పుడూ ముందంజే

ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియా బొగ్గు ఉత్పత్తిలో ఎప్పుడూ ముందంజలోనే ఉంటుందని ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాజమాన్యం వర్క్‌మెన్‌కు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించినందుకు ఏరియా మొత్తానికి గిఫ్ట్ ఇచ్చారని తెలిపారు. ఈ ఏడాది అధిక వర్షాలతో గని ప్రాంతం మునిగి ఉత్పత్తికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డా అనుకున్న లక్ష్యం సాధించడంలో ఉద్యోగులు, పర్యవేక్షకులు, అధికారులు శ్రమించారని కొనియాడారు. ఎన్ని అవంతరాలు వచిచనా ఉత్పత్తిని అధిగమించామన్నారు. కోయగూడెం ఉపరితలగనిలో నెలన్నర రోజులు 37 వేల కోట్ల గ్యాలెన్నల నీరు నిలవల్ని తొగించడం విశేషమని అన్నారు. ఆ ప్రాంతం బొగ్గు బెంచ్ పూర్తి నీటిలో ఉన్న విషయాన్ని వివరించారు. ఇల్లెందులో కొత్త ఓసీ వస్తే అందరికీ ఉపయోగం ఉంటుందని, ఎన్విరాన్‌మెంట్, అటవీశాఖ స్టేజ్-1 అనుమతులు దాదాపు పూర్తి కావచ్చాయన్నారు. ఓసీ ప్రారంభిస్తే ఓబీ మట్టిని తరలించి పాత ఓసీలో పోసేందుకు రహదారుల నిర్మాణం, వంతెలన పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయన్నారు. ఇల్లెందు ఏరియాలో ఏటా నిర్వహించే విధంగా సింగరేణి ఆవిర్భావ వేడుకల్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బెస్ట్ ఎంప్లాయిని ఎంపిక చేసి సన్మానించుకోవడం, కార్మికులు, ఉద్యోగుల కుటుంబాలకు వివిధ రకాల పోటీలు నిర్వహించడం చేస్తున్నామన్నారు. ఇల్లెందు జేకే కాలనీలోని సింగరేణి ఉన్నత పాఠశాల క్రీడా



మైదానంలో ఆవిర్భావ వేడుకల్ని నిర్వహిస్తున్నట్లు జీఎం ప్రకటించారు. 2020-21లో 59.30 లక్షల టన్నులకు గాను 50.50 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేశామని గుర్తు చేశారు. ఏరియాలో ఇప్పటి వరకు ఉన్న 9 లక్షల టన్నుల బొగ్గు నిల్వల్ని కూడా క్లియర్ చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ఎస్‌వోటూజీఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు పి.శ్రీనివాసు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజల ధ్యేయం..చెత్త రహిత పురపాలకం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు పురపాలకాన్ని చెత్త రహిత, ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దడమే పట్టణ ప్రజల ధ్యేయం కావాలని అందుకు అందరం కలసికట్టుగా ముందుకు సాగుదామంటూ ఇల్లెందు పురపాలకం ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీని నిర్వహించారు. పట్టణంలోని వ్యాపార సముదాయ కూడళ్లలో ఆమ్‌బజార్‌లో ఇల్లెందు పురపాలకం ఆధ్వర్యంలో ఇల్లెందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియహరిసింగ్ సూచన మేరకు తడి, పొడి, హానికర చెత్తతోపాటు, ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్



దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ వ్యాపారస్తులు, దుఖాణా యజమానులు సైతం ప్రతి రోజు తడి, పొడి, హానికర చెత్తలను వేర్వేరుగా చేసి ఇల్లెందు పురపాలక వాహనాల్లోనే వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ పూర్తి స్థాయిలో నిర్మూలనకు దుఖాణాదారులు సహకరించాలని ప్లాస్టిక్‌ను అమ్మకూడదని తెలిపారు. ఇప్పటికే పట్టణంలో ప్లాస్టిక్ నిర్మూలనకు సంబందించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జరిమానాలతోపాటు కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇల్లెందు పురపాలకాన్ని జాతీయ స్థాయిలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో అగ్రస్థానంలో నిలుపుదామని అందుకు పట్టణ ప్రజలతో పాటు ముఖ్యంగా వ్యాపారుల సహాయం కావాలని తెలిపారు. ఈ సందర్భంగా తడి, పొడి, హానికర చెత్తను వేరుచేసే విధానాన్ని అందుకు వినియోగించాల్సిన డబ్బాలతో పట్టణంలో నిర్వహించిన ప్రదర్శణ అందరినీ ఆలోచింప చేసింది. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ కమిషనర్ అంకుశ్‌షావళి, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెదేపా బహిరంగ సభకు విస్తృత ప్రచారం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: నేడు ఖమ్మంలో జరగనున్న తెదేపా భారీ బహిరంగ సభ జయప్రదానికై ఇల్లెందు తెదేపా పట్టణ అధ్యక్షులు ముద్రగడ వంశీ పట్టణ, గ్రామాల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. మంగళవారం నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యే భహిరంగ సభకు ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని ప్రచార కరపత్రాలతో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో తిరిగి తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడం



ఖాయమన్నారు. తెలంగాణ ప్రజలు భానిసత్వం నుంచి విముక్తి పొందేందుకు వచ్చే ఎన్నికల్లో ప్రజాభీష్టం మేరకు పరిపాలన చేసే చంద్రబాబునాయుడి తెదేపా పాలనను కోరుకుంటున్నారని పేర్కొన్నారు. తెదేపా ఆధ్వర్యంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ తెలంగాణ అభివృద్ధి సాధించిన విషయలను ప్రజలు ప్రచారంలో బాగంగా వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కారు నర్సయ్య, దాసరి గోపాలకృష్ణ, వినీత్, జానీ, రమేశ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లెందు వార్త

## కరివేదసాగుతో రైతులకు అధికదిగుబడి



గుండాల, డిసెంబరు 20 ప్రభాతవార్త : కరివేద సాగుతో రైతులకు పెట్టుబడి తగ్గడమేగాక అధిక దిగుబడి పొందవచ్చని ఎడిఎ తాతారావు అన్నారు. మండల పరిధిలోని కాచనపల్లి గ్రామంలో పంటపొలాల పరిశీలనలో భాగంగ మంగళవారం రైతులతో సమావేశం అయ్యారు. వరిలో కరివేదసాగు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ ప్రాంత భూముల్లో పామాయిల్, ప్రొద్దుతిరుగుడు వేసుకోవడానికి అనుకూలంగా వున్నాయన్నారు. రైతులు సొంత బోరు, 5 ఎకరాల పట్టాభూమి ఉన్నవారు పామాయిల్ సాగుచేసుకోవాలని సూచించారు. మిర్చి పంటపొలాల్లో ఆవు పేడ, మూత్రం కలిపిన నీటిని పిచికారి చేసుకోవడం వల్ల తామరపురుగు ఉధృతిని తగ్గించవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీకన్య, బోడ లక్‌పతి, సూర్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు దుస్తులు పంపిణీ



ఇల్లెందు, ప్రభాతవార్త : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ఇల్లెందు పట్టణంలోని 24 ఏరియా కమ్యూనిటీ హాల్‌లో క్రైస్తవులకు దుస్తుల్ని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చేతుల మీదుగా పంపిణీ చేశారు. తహసిల్దార్ కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వమత సమ్మేళనం అని ముఖ్యమంత్రి కేసీఆర్ హిందువులకు బతుకమ్మ చీరలు, ముస్లింలకు రంజాన్ తోఫా, క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా దుస్తులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. మతం అనేది కేవలం మనిషి వరకే తప్ప మానవత్వం విషయంలో అంతా ఏకతాటిపై ఉండి ఏదైనా సమస్యలను సాధించుకోవచ్చన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేద క్రైస్తవులకు దుస్తులు అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, దైవజనులు పెలోషిప్ అధ్యక్షులు డేవిడ్‌రాజు, జిల్లా రైతుబంధు సభ్యులు పులిగండ్ల మాధవరావు, జడ్పీటీసీ వాంకుడోత్ ఉమాదేవి, డీసీసీబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, పాల్గొన్నారు.

## 70 మందికి కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఇల్లెందు, ప్రభాతవార్త :



ఇల్లెందు పట్టణం, ఇల్లెందు మండలానికి చెందిన కల్యాణలక్ష్మి లబ్దిదారులకు మంగళవారం చెక్కులను ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చేతుల మీదుగా పంపిణీ చేశారు. 24 ఏరియా కమ్యూనిటీ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి తహసిల్దార్ కృష్ణవేణి అధ్యక్షత వహించారు. 70 మంది లబ్దిదారులకు రూ.70,01,120 చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు కల్యాణలక్ష్మి పథకం భరోసా కలిగిస్తుందన్నారు. కల్యాణలక్ష్మి రూపంలో ఒక పేదింటి ఆడపిల్ల వివాహానికి భరించే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వానిదక్కుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

### నాటి ప్రధాని విగ్రహం నేడు పాదల్లో

# పట్టించుకునే వారు లేని కాంగ్రెస్ నాయకులు

దమ్మపేట రూరల్, ప్రభాతవార్త : నాడు ఆ నేత విగ్రహానికి పూలదండలు వేయనివారు లేరు. ప్రతి వర్ధంతి కి, జయంతికి, వివిధ ప్రత్యేకత కలిగిన రోజులకు ఆ విగ్రహం వద్ద అన్నదానాలు, సత్కారాలు, సన్మానాలు ఇలా ఎన్నో ... మరి గత కొన్ని సంవత్సరాలుగా ఇట్టి విగ్రహానికి పూలదండలు వేసేవారే లేరు. కనీసం మండల కేంద్రంలో ఓ మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, గాంధీ వారసుడు ఒకరు ఉన్నారని, ఆయన పేరే స్వర్గీయ ఇందిరాగాంధీ తనయుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని నేటి మండల కాంగ్రెస్ నాయకులకు గుర్తే లేదు మరి. ఎందుకంటే పదవులు, గొప్పలు, సన్మానాలు, కీర్తిప్రతిష్టలు వీటికోసం తాపత్రయం పడుతున్నారే తప్ప సీనియర్ నాయకులను గౌరవించుకోలేని కుసంస్కారానికి ఇక్కడి స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారని కొందరు కాంగ్రెస్ అభిమానులు బహిరంగంగా విమర్శించు కుంటున్నారు. ఇంతకీ విషయం ఏమంటే మాజీ



ప్రధాని రాజీవ్‌గాంధీ ( నేటి రాహుల్ గాంధీ తండ్రి) విగ్రహాన్ని ఆనాడు కాంగ్రెస్ మంచి ఫామ్ లో ఉన్నప్పుడు మండల ప్రధాన కూడలిలో కొందరు అభిమానులు ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నంత కాలం ఆ విగ్రహానికి మహర్దశ అంతా ఇంత కాదు సుమీ. రంగు వెలిసిందంటే రంగు పడాల్సిందే అన్నట్లుగా నాడు కాంగ్రెస్ నాయకులు పనిచేసేవారు. కాలక్రమంలో కాంగ్రెస్ ఉనికి క్రమేణా తగ్గముఖం పట్టడంతో విగ్రహాన్ని ఎవరూ పట్టించుకోలేదు. నాడు క్రొత్తగా దివంగత రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి రావడంతో మరలా కాంగ్రెస్ నాయకులు రోడ్లపై రెపరెపలు చూపించారు. అప్పుడు కూడా రాజీవ్‌గాంధీ విగ్రహానికి ఏమాత్రం గౌరవం తగ్గకుండా కార్యక్రమాలు చేశారు. పూర్తిగా తెలంగాణ వచ్చాక, ఆపై కాంగ్రెస్ రాజకీయంగా బలహీన పడ్డాక ఎవరూ కనుచూపుమేరలోనైనా కానరాలేదు. మళ్ళీ రాహుల్‌గాంధీ రాకతో జూడో యాత్రతో కాంగ్రెస్ నాయకులలో సందడి రాగాలు మ్రోగుతున్నాయే గానీ, గ్రూపు రాజీయాలపై ఆసక్తితో కనీస పార్టీ ధర్మా, అధర్మాలు మరిచి పదవులు, పెత్తనాలు, సీట్లు, వంటి వాటిపై శ్రద్దకనబరుస్తూ పునాది నాయకులను విస్మరిస్తు న్నారని కాంగ్రెస్ అభిమానులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ సీనియర్లను కలుపుకొని, కాంగ్రెస్ వాదులతో ముందడుగు వేస్తే ఫలితాలు దక్కక మానవని సీనియర్ కాంగ్రెస్ వాదులు, అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# హత్య కేసులో నిందితుని అరెస్టు



అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: మండలంలో దారుణ హత్యకు గురైన ఆర్ఎంపి వైద్యుడి మృతి హత్యకేసులో నిందితున్ని పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో వివరాలు తెలియజేశారు. మండల పరిధిలోని తిరుమలకుంట గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు లింగాల చక్రధర్‌రావు ఈనెల 8వ తేదీన మండల పరిధిలోని వినాయ కపురం శివారులో హత్యకు గురి కావడం జరిగిం ది. ఈ క్రమంలో మృతుడి భార్య జయలక్ష్మి ఫిర్యాదు మేరకు విచారించిన పోలీసులు ఈ కేసులో అనుమానిత వ్యక్తిగా ఉన్న వినాయక పురం గ్రామానికి చెందిన నజీర్‌పై నిఘా ఏర్పాటు చేశారు. మంగళవారం నజీర్ మండలంలోని నారంవారిగూడెం సమీపంలో పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించగా హత్యచేసి నట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితుడు మృతుడికి కోడిపందాల వద్ద స్నేహం ఉన్న నేపథ్యంలో ఈనెల 8వ తేదీన వినాయకపురంలో కోడిపందాలు జరుగుతున్నాయని, పెద్ద పెద్ద వాళ్ళు వస్తున్నారని నమ్మబలికి బంగారం వస్తు వులు పెట్టుకొని రావాలని చక్రధర్‌రావుని నజీర్ కోరాడు. సాయంత్రం ఇద్దరు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వినాయకపురం శివారులో ఆపి కత్తితో దాడి చేసి చంపినట్లు తెలిపారు. అక్కడ నుండి మృతుడి వద్ద గల ఫోన్, ద్విచక్రవాహనాన్ని తీసుకొని పరారు కాగా పట్టుకున్నట్లు తెలిపారు. నిందితున్ని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పేర్కొ న్నారు. ఈ సమావేశంలో ఎస్ఐలు రాజేష్‌కు మార్, కిషోర రెడ్డి ఉన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుల అత్యవసర సమావేశం



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: టిపిసిసి సభ్యులు జేష్ట సత్యనారాయణ చౌదరి అధ్యక్షతన మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకుల అత్యవసర సమావేశం నిర్వహించారు. దాసరి నాగేంద్రరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చౌదరి మాట్లాడుతూ జిల్లా స్థాయి నుండి మండల స్థాయి, గ్రామ స్థాయి వరకూ కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తూ కార్యకర్తలకి, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ పనిచేసే నాయకులకు మాత్రమే పదవులు కట్టబెట్టాలని అన్నారు. సామర్థ్యం లేని నాయకులు పదవులు ఇస్తే పార్టీ మనుగడ కోల్పోయే ప్రమాదం ఉందని కావున ఈ విషయాన్ని పిసిసి గుర్తించి కష్టపడి పనిచేసే వారిని గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిన పార్థసారధి, బండారు శ్రీనివాసరావు, దుర్గారావు, పానుగంటి రాణా ప్రసాద్, కొనకళ్ళ లక్ష్మణరావు, కె ఉదయ్‌కుమార్, దాసరి రవికుమార్, ఫకీరు, అమర్‌నాద్, సూరిబాబు, రాంబాబు, లక్ష్మణ్ నాయక్, రాము, మంగారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీ

కామేపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త : కామేపల్లి మండలం ముచ్చర్ల వెంకటలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం ఉదయం 11:30గంటలకు నిర్వహించనున్న కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చేతుల మీదుగా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్స్‌ను పంపిణీ చేయడం జరుగుతుందని తహశీల్దార్ కోట రవికుమార్ మంగళవారం తెలిపారు. అదే విధంగా కళ్యాణలక్ష్మీ, షాదీముబాకర్ లబ్దిదారులకు కూడా చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీ కృష్ణ దేవాలయ నిర్మాణానికి రూ. 2 లక్షల విరాళం



సత్తుపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త: పట్టణంలోని జవహర్ నగర్‌లోగల శ్రీ కృష్ణదేవాలయ నిర్మాణానికి ఆ కాలనీకి చెందిన కంచేటి రమేష్ దుర్గ దంపతులు రూ. 2 లక్షల విరాళాన్ని మంగళవారం అందజేశారు. ఆలయ నిర్మాణానికి తమ వంతు సాయం అందజేసిన దంపతులకు కమిటీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించిది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అద్దంకి అనీల్ కుమార్, కమిటీ బాధ్యులు గుంజా వెంకటేశ్వరరావు, పెంద్ర బాపయ్య, దేవుళ్ల శ్రీను, శైలజ, అశ్విని, మంగ, వరలక్ష్మీ, ఆదినారాయణ, వెంకటేశ్వరరావు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలి

కామేపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని టీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు అజ్మీర బాబురావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర బన్సీలాల్ డిమాండ్ చేశారు. మంగళవారం నిర్వహించిన సంఘ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. డీఏ బకాయిలను మంజూరు చేయాలని కోరారు. జీవో 317 స్పౌజ్ బాధితుల సమస్యలను పరిష్కరిం చాల న్నారు. డీఎస్సీ ద్వారా ఖాళీలను భర్తీ చేయాలన్నారు.పీఆర్‌సీని విడుదల చేయాలన్నారు. పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ శంకర్, డి ఈరియా, డి రాజశేఖర్, బి సోమల్ల, టంకు బి రామ్‌సింగ్, బి భాస్కర్ పాల్గొన్నారు.




## చిలకలగండి హుండీ ఆదాయం లెక్కింపు



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: మండల పరిధిలోని వినాయకపురం సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయ హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించడం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు పి బెయిల్‌సింగ్ ఆధ్వర్యంలో ది.27.10.2022 నుండి 20.12.2022 వరకూ వచ్చిన ఆదాయాన్ని లెక్కించగా రూ.76,513లు వచ్చినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా జాతర వేలంకు సంబంధించి రంగులరాట్నం, ఐటమ్స్ కొరకు మూలరంగస్వామి రూ.5,06,500లకు పాడినట్లు మిగిలిన పాటలు వాయిదా పడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి సూర్య ప్రకాష్, సర్పంచ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడికి సర్జరీ నిమిత్తం ఆర్థిక సహాయం



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: పట్టణంలోని వడ్డెర బజార్‌కు చెందిన వల్లపు వెంకటేష్ బైక్ ప్రమాదానికి గురై గాయాల పాలయ్యాడు. అయితే అతనికి వైద్యులు సర్జరీ చేయాలని సూచించడంతో నారంవారిగూడెం పంచాయతీ సర్పంచ్ వెంకటముత్యం రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని వడ్డెర బజారుకు చెందిన దేరంగుల శ్రీను ఫ్రండ్స్ మంగళవారం వెంకటేష్‌కు సర్జరీ కోసం రూ.7వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకర్, నాగలక్ష్మి, చిన్నారి, నిరోష, వెంకటలక్ష్మి, బేగం, మాధవిలత తదితరులు ఉన్నారు.

## నాగేశ్వరావుకు పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త: అశ్వారావుపేట సొసైటీ అధ్యక్షులు నూతక్కి నాగేశ్వరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆయనకు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున ఇన్సూరెన్స్ మంజూరి కాబడింది. ఈక్రమంలో మంగళవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీనివాసరావు, ఇన్సూరెన్స్ ఇంచార్జి సోము భరత్ కుమార్‌ల సమక్షంలో రూ. 2లక్షల పార్టీ ఇన్సూరెన్స్ ఆర్డర్ కాపీని నాగేశ్వరావు సతీమణి నూతక్కి బేబి జోహార్ బాయ్‌కు అందజేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు జారె ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గరం గరం-పార్టీ మండలాధ్యక్షుడిపై వేటు

## -ఆయన స్థానంలో కన్వీనర్‌గా ఎంపిటిసి ఉమాశంకర్



కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 20

సింగరేణి మండల తెరాస అద్యక్షులు తోటకూరి రాంబాబును తొలగిస్తున్నట్లు వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ తెలిపారు. ఆయన స్థానంలో మండల కన్వీనర్‌గా ఎంపిటిసి ఉమాశంకర్‌ను నియమిస్తున్నట్లు చెప్పారు క్రిస్మస్ సందర్భంగా పేద క్రైస్తవులకు ప్రభుత్వం అందజేసే దుస్తుల పంపిణీ కార్య క్రమం ఎంఎల్‌ఏ చేతుల మీదుగా మంగళవారం జరగాలి ్స ఉంది. అయితే ఉదయం 10.30గంటలకు ఎంఎల్‌ఏ వైఎస్ఎన్ గార్డెన్‌కు రాగా ఖాళీకుర్చీలు దర్శనమిచ్చాయి. దీంతో ఎంఎల్‌ఏ అసహనానికి గురై అక్కడే ఉన్న తెరాస మండల అధ్యక్షులు తోటకూర రాంబాబు, ఇతర నేతలపై ప్రభుత్వ కార్యక్రమ నిర్వహణ ఇలాగేనా అని ఆగ్రహించారు. నిర్వహణకు సంబందించిన బాద్యులు ముందుగా చూసుకోవద్దా అని గిఫ్టులు తీసుకోవాల్సిన మహిళలు లేకపోవడంతో పాస్టర్లను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ ప్రబుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలుపుతూ క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఇతర కార్యక్రమాలు ఉండగా తాను వెళ్తున్నానని బుధవారం పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేయాలని తాహశీల్దార్‌ను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎంఆర్వో లక్ష్మీ, ఎంపిపి మాలోతు శకుంతల, సర్పంచ స్రవంతి, ఎంపిటిసి ఇమ్మడి రమాదేవి, హనీఫ్

# గ్రామాల్లో సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలి



కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 20

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ్త పథకాలను ప్రజా ప్రతినిదులు నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల అన్నారు మండల తెరాస కారా ్యలయంలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్‌గా నియమించంబడ్డ ఉమాశంక ర్‌ను సన్మానించారు. ఎంపిపి మాట్లాడుతూ ఇప్పటివరకు పనిచేసిన తెరాస అధ్యక్షులు తోటకూరి రాంబాబు ప్రజాప్రతినిదులను సమన్వ యంగా కలుపుకుని పోయి పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారన్నారు. ఎంఎల ఏ నిర్ణయం మేరకు మండల అధ్యక్షుడ్ని తొలగించి కన్వీనర్‌గా ఎంపిటసి ఉమాశంకర్‌ను నియమించినట్లు చెప్పారు. పలువురు సర్పంచ్‌లు బిఆర్ఎస్ నేతలు కన్వీనర్‌ను ఉమాశంకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా కన్వీనర్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని చెప్పారు తనను కన్వీనర్‌గా నియమించినందుకు ఎంఎల ఏ రాములు నాయకకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం వైఎస్ఎన్ గార్డెన్‌లో జరిగే క్రిస్మస్ దుస్తుల పంపిణీని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్, ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన ్న, నాయకులు ముత్యాల సత్యనారాయణ, నర్సి ంగ్‌శ్రీనివాస రావు, పిల్లి వెంకటేశ్వర్లు, మాలోతు కిషోర్, బత్తుల శ్రీనివాసరావు, మల్లెల నాగేశ్వరరావు, శ్రీను నాయక్, ఆదినారాయణ, బానోతు కుమార్, రఘు, కోటి పాల్గొన్నారు.

## లోకాయుక్త ఆదేశాలతో పనులు తనిఖీ చేసిన సిఇఓ



కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 20

సింగరేణి పంచాయతీలో నిదుల వినియోగానికి సంబందించి గత కొంతకాలంగా సర్పంచ , వార్డుసభ్యుల మధ్య నెలకొన్న అంశంపై మంగళవారం లోకాయుక్త హెచ్‌ఆర్‌సి ఆదేశాల మేరకు గ్రామంలో జరిగిన పనులను తనిఖీ చేసే క్రమంలో జడ్పి సిఇవో అప్పారావు పరిశీలించారు. రహదారులు త్రాగునీటి పైపులైనులను పరిశీలిస్తూ వీడియో తీసారు. 2020లో పంచాయతీ నిదులపై వార్డు సభ్యులు గౌసుద్దీన్ ఆధ్వర్యంలో హెచ్‌ఆర్‌సి లోకాయక్త పిర్యాదుల మేరకు విచారణ చేపట్టారు. సిఇఓ వేసిన రహదారులను పరిశీలించడంతోపాటు పూర్తిస్తాయిలో విచారణ చేపట్టి నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నారు ఈ కార్యక్రమంలో ఎంపిడివో చంద్రశేఖర్, ఎంపివో రాజారావు, ఎంఆర్ఓ లక్ష్మీ ,కార్యదర్శి పాల్గొన్నారు.

## వార్డు సభ్యుల నిరసన



కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 20

పంచాయతీ నిదుల వినియోగంలో అ క్రమాలు చోటుచేసుకున్నాయిని ఆ పైకాన్ని రికవరీ చేయాలని పంచాయతీ వార్డు సబ్యులు, ఎంపిటిసి జడల వసంత మంగళవారం బసా ్టండ్‌సెంటర్ నిరసన చేపట్టారు వార్డ ్డసబ్యులు గౌసుద్దీన్ మాట్లాడుతూ పంచాయతీ నిదుల వినియోగం విషయంలో చే సిన పిర్యాదు మేరకు విచారణ పరంగా బాద్యులైన సర్పంచ్, ఉపసర్పం చ్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు నిధులను రికవరీ చేయడంతో పాటు పంచాయతీలో అబివృధ్ ్ధ పనులకు వినియోగిం చాలన్నారు. 3 ఏళ్లు గడుస్తున్నా సమస్యకు పరిష్కారం చూపలేదన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సత్యనారాయణ, రమేష్, రోహిత, నస్రీన్, సుజాత, నాగమణి పాల్గొన్నారు .

## 50 వసంతాల గోడ పత్రికలు ఆవిష్కరణ



వైరా,డిశెంబర్20,ప్రభాతవార్త:

పౌరహక్కుల ఉద్యమం 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గోడ పత్రికను ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షురాలు దొబ్బల శిరీష ఆవిష్కరించారు. ఈనెల20వ తేదీన రెండు రాష్ట్రాల పౌరహక్కుల సంఘం ఆధ్వర్యంలో గుంటూరు మెడికల్ కాలేజి ఎదురుగా ఎంజివో కళ్యాణ మండపంలో జరగనున్న మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ప్రజల జీవన విధానంలో హక్కులను రక్షించుకునే బాధ్యత నేటి పౌర హక్కుల ఉద్యమ కర్తవ్యమేనని అన్నారు. ప్రశ్నించే ప్రజా గొంతుక పౌరహక్కుల సంఘం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులను ఆదరించాలి



వైరా,డిశెంబర్20,ప్రభాతవార్త:

వైరా మండలం గొల్లపూడి వృద్ధాశ్రమంలో 37వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ వృద్ధులను వృద్ధాప్యంలో పిల్లల్లా చూసుకోవాలని, వృద్ధులు చిన్న పిల్లలతో సమానం అని, ప్రతిఒక్కరూ ఆదరించి తగిన సహాయ సహకారాలు అందించాలని అన్నారు. క్లబ్ ఆధ్వరనయంలో ఆశ్రమంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, వృద్ధులకు తగిన సహాయ సహకారాలు అందించచాలి, ఇక ముున్ముందు కూడా క్లబ్ సహకారాలు తప్పకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, జిఎస్‌టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, చింతలపూడి వెంకటేశ్వరరావు, ఆశ్రమ నిర్వాహకులు కె.నర్సింహారావు, ఫాస్టర్ రాంక్లీన్, కె.విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.




## కంటి వెలుగు కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష



వైరా,డిశెంబర్20,ప్రభాతవార్త:

వైరా మండలం, మున్సిపాలిటీలో త్వరలో జరగనున్న కంటి వెలుగు కార్యక్రమంపై మండల మున్సిపాలిటీ స్థాయి సమీక్షా సమావేశం మండల పరిషత్ కార్యాలయం ఎంపిడివో రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమం రెండో విడత చేపడుతున్న నేపద్యంలో ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమం విజయవంతంగా సాగే విధంగా చూడాలని అన్నారు. ఈ సమీక్ష కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ అనిత, ఇంచార్జి ఎంపిడివో రమాదేవి, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, ఎంపివో జ్యోత్స్న, డాక్టర్ నాగరాజు, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి అండగా సన్‌రైజ్



వైరా,డిశెంబర్20,ప్రభాతవార్త:

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి లక్ష్యమని సమితి అధ్యక్షురాలు మాలతిదాస్ అన్నారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఏనుగు సుమన్‌బాబు పుట్టినరోజు సందర్భంగా వైరా, బోనకల్ మండలాల్లో, దాచాపురం, రాపల్లి గ్రామాల్లో నిస్సహాయస్థితిలో ఉన్నవారికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. సేవా సమితి ద్వారా అవసరమైన వారికి సేవ చేయడమే ధ్యేయంగా ఆపదలో ఉన్నవారికి అండగా ఉండేవిధంగా సంస్థ ముందుకు పోతుందని తెలిపారు. ఆర్ధిక సహాయాన్ని అందించిన ఏనుగు సుమన్‌బాబును వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ విద్యార్ధినికి ఆర్ధిక సాయం



వైరా,డిశెంబర్20,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపాల్ చైర్మన్ లయన్ సూతకాని జైపాల్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ చదువుతున్న భవితకు రూ.6వేలు ఆర్ధిక సహాయాన్ని కాపా మురళీకృష్ణ చేతలు మీదుగా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నంబూరి మధు, చింతోజు నాగేశ్వరరావు, రాయపూడి వెంకటేష్, లగడపాటి ప్రభాకర్, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, పెనుగొండ ఉపేందర్, కొణతాలపల్లి సుబ్బారావు, కొల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్ఆర్ నిధులపై ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలతో చర్చించిన డైరెక్టర్

### మార్చిలోగా నిధులు ఖర్చు చేయండి

*సత్తుపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*

సింగరేణి పరిసర ప్రాంతాలలో సామాజిక బాధ్యతలో భాగంగా సింగరేణి సంస్థ ప్రజల ఉపయోగార్ధం వెచ్చిస్తున్న సీఎస్ఆర్ నిధులు (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సబులిటీ) వచ్చే మార్చిలోగా నిధులు ఖర్చు చేయాలని స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఖమ్మం ఎమ్మెల్సీ తాత మధుసుధన్‌రావుతో సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్ అ ండ్ ఫా)ఎస్. చంద్రశేఖర్ చర్చించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య క్యాంపు కార్యాలయంలో సోమవారం రాత్రి సింగరేణి ప్రభావిత గ్రామాలైన వెంగళరావు గనర్, ఎన్టీఆర్‌నగర్, రాజీవ్‌నగర్, గౌరిగూడెం, కొత్తూరు, కిష్టారం, రేజర్ల, లింగపాలెం , కొమ్మేపల్లి తదితర సింగరేణి యామ్లెట్ గ్రామాలలో సీఎస్ఆర్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, బిల్డింగ్‌లు, డ్రైన్స్, ఆర్వో ప్లాంట్‌లు,



త్రాగునీటి బోర్లు తదితర పనులను వచ్చే మార్చి 2023 నాటికి పూర్తి చేసుకోవాలని సింగరేణి డైరెక్టర్ చంద్రశేఖర్ వారితో చర్చించడం జరిగింది. ఏప్రిల్ టూ మార్చి ఫైనాన్స్ ఇయర్ లోగా సింగరేణి పరిసర ప్రాంతాలలో బాంబ్ బ్లాస్టింగ్ ప్రభావిత గ్రామాలైన ఎన్టీఆర్‌నగర్, రేజర్ల, రాజీవ్ నగర్, కొంపెల్లి, లింగపాలెం, కిష్టారం ఎ స్సీ, బీసీ కాలనీలలో ఇళ్ల మరమ్మతులు కూడా చేపట్టాలని సూచించారు. అదే విధంగా ప్రజలకు అవసరమైనటువంటి పనులను సీఎస్ ఆర్ నిధుల నుంచి ఆయా గ్రామాలలో సీసీ రోడ్లు, మరియు పాఠశాలలకు సంబంధించిన బిల్డింగ్‌లు, వీధులలో డ్రైన్స్, ప్రజలకు కావాల్సిన ఆర్వో ప్లాంట్‌లకు సంబంధించినటువంటి ఫైనాన్స్ ఇయర్‌లోగా పూర్తి చేసుకొని నిధులు ఖర్చు చేయాలని ఫైనాన్స్ ఇయర్ దాటితే అట్టి నిధులు నిరుపయోగమవుతాయని డైరెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. పరిసర గ్రామాలలో పర్యావరణ పరిరక్షణ కు సంబంధించి నాటిన మొక్కలకు ట్రీ గాడ్స్ మరియు వీధిలైట్ల ఏర్పాటు, గ్రంథాలయం రిపేర్లు, వేంసూరులో పాఠశాలల మరమ్మతులు చేపట్టాలని డైరెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. ఈ చర్చలలో కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్, ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, జేవీఆర్ ఓసీ పీవో ఎస్. వెంకటాచారి, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి తదితరులున్నారు.

# మండలంలో మాజీ మంత్రి సంభాని పర్యటన

*పెనుబల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

టిపిసిసి కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ మంగళవారం పెనుబల్లి మండలంలో పర్యటించారు. మండల పరిధిలోని కొత్త కారాయిగూడెం సర్పంచ్ శ్రీదేవి, రవికుమార్ దంపతుల కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు సంగీత, అన్వేష్‌లను ఆశీర్వదించారు. ఇటీవల మృతిచెందిన వియం. బంజర్ సర్పంచ్ భూక్య పంతులి భర్త చందానాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. చందానాయక్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు కర్రి సత్యనారాయణ, చెన్ను పుల్లారావు, యలమంచిలి సాయి, దడిపిని నాగయ్య, యలమంచిలి నాగేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ బిసి సెల్ కార్యదర్శి బోగి నర్సింహారావు, వంగా ప్రసాద్,



గోగినేని రమేష్, మేకతొట్టి కాంతయ్య, బెల్లంకొండ సీతారాములు, జిల్లేళ్ళ నరసింహ స్వామి, ఫకీర్‌సాహెబ్, బొప్పన రాంమోహన్, వేముల నర్సింహారావు, బొర్రా రవి, కల్లూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గా ప్రసాద్, నరేంద్ర, కాసులు పాల్గొన్నారు.

# ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి : సంభాని

*సత్తుపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:*

రైతులు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి కష్టపడి పండించిన ప్రతి ధాన్యపు గింజను గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు, సత్తుపల్లి నియోజకవర్గఇంచార్జి, మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ అన్నారు. నియోజకవర్గంలోని వేంసూరు మండలంలో మంగళవారం ఆయన పలు గ్రామాలలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించి మర్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారే తప్ప కొనుగోలు చేయడంలో రైతులను తేమ శాతం పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని రైతులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

ఆరుకాలం కష్టపడి రైతులు పెట్టుబడి పెట్టి పండించిన పంటకు గిట్టుబాటు దర కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఓ పక్క సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అంటూ మరో వైపు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని



కొనకుండా తేమ శాతం, గ్రేడింగ్‌లు, తదితర కొర్రీలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరైన పద్దతి కాదన్నారు. ఇప్పటికైనా రైతులను ఇబ్బందులు పెట్టకుండా ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**మండలంలో సంబాని విస్తృత పర్యటన :**

వేంసూరు మండలంలోని పలు గ్రామాలకు చెందినటువంటి వారి వివాహాలు చేసుకున్నటుంటి నూతన వ ధూవరుల ఇళ్లకు వెళ్లి ఆశీర్వదించారు. అదే విధంగా మండలంలో పలు గ్రామాలలోని మృతి చెందిన వారి ఇళ్లకు వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. మండలంలోని లింగపాలెం గ్రామానికి చెందిన వందనపు శ్రీనివాసరావు మౌనిక దంపతుల కుమార్తెలు నవనిశ్రీ, లోక్షితలను మొద్దులగూడెం సర్పంచ్ బాబూజీ మరియు అడిసర్లపాడు గ్రామంలో రేపాలి ముక్తారావు, కృష్ణవేణి దంపతుల కుమార్తె భవానీ శ్రీనివాసరావులను సంబాని ఆశీర్వదించారు. అదే విధంగా వెంకటాపురం గ్రామంలో ఏడా లాలయ్య, అడిసర్ల గ్రామంలో బండి పుల్లారెడ్డిలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఆయన వెంట జిల్లా కిషాన్ మోర్చా నాయకులు రావుల పుల్లారావు, జిల్లా సీనియర్ నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఇద్దగాని మధు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, ప ట్టణ కార్యదర్శి కొర్రపాటి సాల్మన్ రాజు, సర్పంచ్ హేమలత బుచ్చాలు, కల్లూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గా ప్రసాద్, సత్తుపల్లి మండల యువజన కాంగ్రెస్ అ ధ్యక్షులు తోట రాజేష్, కాంగ్రెస్ నాయకులు చిలకుర్తి జగన్, సంధీప్, పోతు రాజు నరేంద్ర, కాసులు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు పంపిణీ

*కల్లూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త*

క్రిస్టమస్ పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలను మంగళవారం ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పంపిణీ చేశారు. అనంతరం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపిడిఓ రవికుమార్, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, సొసైటి చైర్మన్ పాలెపు రామారావు, నాయకులు పసుమర్తి చందర్‌రావు,



లక్కినేని రఘు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, లబ్దిదారులు, పాస్టర్లు పాల్గొన్నారు.

**కల్లూరులో క్రిస్మస్ తాత సందడి**

మండల పరిధిలోని పెద్దకోరుకొండి ఆర్‌సిఎం చర్చి పరిధిలోని తాళ్ళూరు, వెంకటాపుం, చిన్నకోరుకొండి, పెద్దకోరుకొండి, చెన్నూరు, ఎర్రబోయినపల్లి గ్రామాల్లో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మత గురువులు జోజిబాబు, నరేష్‌ల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా క్రిస్మస్ తాత వేషధారణతో ఇంటింటికి తిరుగుతూ



క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు ప్రభువు ఈ భూలోకంలోకి వస్తున్నారని, ప్రతి ఒక్కరిని ఆధ్యాత్మికంగా, ఆశీర్వాదకరంగా, ఆర్థికంగా, ఆరోగ్యకరంగా నడిపించేందుకు ఈ లోకానికి రాబోతున్నారని పాటలతో, నృత్యాలతో, బైబిల్ వ్యాక్యాలతో అందరినీ సంతోషపరిచారు. ఇంటింటికి తిరిగి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో కన్యస్త్రీలు, ఉపదేశకులు, సంఘస్థులు, యువతీ యువకులు పాల్గొన్నారు.




## నేడు మండలంలో తమ్మినేని పర్యటన

*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 20*

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమి మ్మనేని వీరభద్రం బుధవారం పర్యటించనున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి అయినాల రావ ులింగేశ్వర రావు తెలిపారు. మండలంలోని గోపాలపేటలో సాయంత్రం 5 గంటలకు, కుర్నవల్లిలో రాత్రి 7 గంటలకు జరిగే జనరల్ బాడీ సమావే శంలో పాల్గొంటారని చెప్పారు. పార్టీ సభ్యులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## నారాయణ పురంలో పర్యటించిన ట్రైనీ కలెక్టర్

*తల్లాడ, ప్రభాతవార్త,*



ట్రీనీ కలెక్టర్ రాధిక గుప్తా శిక్షణలో భాగంగా మంగళవారం పలు ధృవీకరణ పత్రాల విచారణకు తల్లాడ రెవిన్యూ పరిధిలోని నారాయణ పురం, గొల్ల గూడెంలలో కుటుంబ సభ్యుల దృవీకరణ పత్రం, ఈడబ్ల్యుఎస్ సర్టిపికెట్ జనన ధృవీకరణ పత్రం, ఓబిసి సర్టిఫికెట , కుల సర్టిఫికెట్లు క్షేత్రస్థాయిలో ఎలా విచారణ చేస్తారో అడిగి తెలుసుకున్నారు

## మండల అభివృద్ధికి శాయశక్తులా సహకరిస్తా



*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 20*

అన్ని శాఖల అధికారులు పరస్పరం సహకారంతో పని చేసుకుని మండల స్థాయిని పెంచాలని, మండల అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జరిగిన సమావేశంలో ప్రధాన అంశాలుగా మిషన్ భగీరథ పని తీరు గురించి, గ్రామ పంచాయతీలకు వచ్చే సిసి చార్జిల గురించి విద్యుత్ అధికారులతో చర్చించారు. సిసి చార్జీల వలన పంచాయతీపై అదనపు బారం పడుతుం దని తెలిపారు సమావేశం అంగన్వాడీ కేంద్రాలకు టీచర్లు, ఆయాలు సరిపడా ఉండేలా చూడాలని చర్చించారు. ఖాళీగా ఉన్న 3 అంగన్వాడీ టీచర్, 6 ఆయాల పోస్టుల భర్తీని త్వరితగతిన చేయాలని సిఫారస ుచేసింది ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దిరిశాల ప్రమీల, ఎంపిడివో రవీంద్రారెడ్డి, ఎంపిఓ శ్రీదేవి, వైద్యాధికారి నవ్యకాంత్, సిడిపిఓ కృష్ణకు మారి, మండల ఇతర అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రేంజర్ అరవింద్, పిఆర్ఎఇ అశోక్, ఎంఇఓ దామోదర ప్రసాద్, రెడ్డం వీరమో హనరెడ్డి, ఈసూబు, ఎవో తాజుద్దీన్, ఎపివో కోటయ య్య, ఎపిఎం శ్రీనివా సరావు, తల్లాడ ఇఓ ఉమ పాల్గొన్నారు.

## అన్ని మతాలను సమానదృష్టితో చూసే ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్సే



*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 20*

అన్ని మతాలను సమానదృష్టిలో చూసే ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ అని ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య కొనియాడారు. రైతువేదికలో క్రిస్టియన్ సోదరులకు దుస్తులుపంపిణీ చేసిన అనంతరం తహశీల్దార్ శ్రీలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ హిందు ముస్లిం క్రైస్తవు లను సమాన దృష్టిలో చూడడంలో కెసిఆర్ సఫలీకృతులయ్యారని క్రైస్తవు లకు చిరుకానుకగా దుస్తులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటసి దిరిశాల ప్రమీల, వీరమోహనరెడ్డి, వెంకట్‌లాల్, భద్రరాజు, సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్, శీలం కోటారెడ్డి, రు ద్రాక్ష బ్రహ్మం, దిరిశాల దాసురావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, మువ్వా మురళీ, జీవిఆర్ పాల్గొన్నారు

# బిజేపి విధానాలు ప్రజాస్వామ్యానికే పెనుప్రమాదం:తమ్మినేని

*నేలకొండపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:*
దేశంలో రాజ్యాంగ ధర్మానాలను విస్మరిస్తున్న బిజేపి విధానాలు ప్రజాస్వామ్యానికే పెనుప్రమాదమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వెల్లడించారు. మంగళవారం పార్టీ జనరల్‌బాడీ సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న రోజులలో బిజేపి రూపంలో అతిపెద్ద ప్రమాదాన్ని అడ్డుకునేందుకే మునుగోడు ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీకి సహకరించినట్లు చెప్పారు. కమ్యునిస్టుల సహకారం లేకపోతే మునుగోడు ఎన్నికలలో టిఆర్ఎస్ ఓడిపోయేదని సాక్షాత్తు అన్ని మీడియా సంస్థలు, రాజకీయ పార్టీలు, మేధావులు విస్తృతంగాప్రచారం చేస్తున్నారని చెప్పారు. కమ్యునిస్టులు టిఆర్ఎస్ పార్టీ కల్సి పని చేస్తే రాబోయే ఎన్నికలలో



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10కి 10 సీట్లు సునాయసంగా గెలుస్తామన్నారు. సిపిఎం పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపులో పార్టీ కార్యకర్తలు మెలిటెన్సీగా పాల్గొని సమర్దవంతగా పని చేయాలని చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 29,30,31వ తేదీలలో ఖమ్మం నగరంలో జరుగనున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహసభలలో కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్ ముఖ్యఅతిధిగా హజరౌతారని ఆయన చెప్పారు. ఈ మహసభలలో రైతులు, వ్యవసాయ కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండి రమేష్, జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, రాయల వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చా నర్సింహరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మీ, మందడపు మురళీకృష్ణ, రాసాల కనకయ్య, కట్టెకోల వెంకటేశ్వర్లు, మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు ,ఎడ్ల తిరుపతిరావు, రాసాల నవీన్ పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్‌పై జెండా ఎగురవేయాలి

**-టీయూడబ్ల్యూజె(ఐజేయు) ర్రాష కార్యదర్శి**
*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*
వరంగల్ ప్రెస్ క్లబ్‌పై టీయుడబ్ల్యూజే (ఐజేయు) జెండా ఎగురవేయాలని టీయూడ బ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ కోరారు. మంగళవారం హన్మకొండలో బాల సముద్రంలో జరిగిన టీయుడబ్ల్యూజే(ఐజెయు) ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమ, అభివృద్ధి హక్కుల పరిరక్షణ కోసం టీయుడబ్ల్యూజే నిరంతరం పని చేస్తుందన్నారు. కాలం చెల్లింన వరంగల్ ప్రెస్‌క్లబ్ కమిటీ తప్పుడు సాంకేతాలు ప్రెస్ సభ్యులకు అందజేస్తూ గందరగోళం సృష్టిస్తుందన్నారు. ప్రెస్ క్లబ్ సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన జర్నలిస్టులందరికి సభ్యత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. త్వరలో జరిగే వరంగల్ ప్రెస్‌క్లబ్ ఎన్నికల్లో విజయం సాధించేందుకు అనుసించాల్సిన విధి విధానాలపై దిశ నిర్ధేశం చేశారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా జరిగేలా




కోఆర్డినేటర్ కమిటీ, కమ్యూనికేషన్ కమిటీ, ఆర్గనైజింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. టీయూడబ్ల్యూజే(ఐజేయు) విజయం కోసం జాతీయ, రాష్ట్ర, జిల్లా కమిటీ బాధ్యులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో జాతీయ, రాష్ట్ర నాయకులు దాసరి కృష్ణారెడ్డి, గాడిపల్లి మధుగౌడ్, వల్లాల వెంకటరమణ, గుంటి విద్యాసాగర్, రామచందర్, తోట సుధాకర్, దుర్గా ప్రసాద్, సాగర్, గడ్డం, కేశవమూర్తి, పిన్నా శివకుమార్, కంకణాల సంతోష్, కెంచె కుమారస్వామి, సంగోజు రవి, రజిని కుమార్, మిటపల్లి రజినీకాంత్, పివి మధన్‌మోహన్, జన్నుస్వామి, శంషుద్దిన్, సిరికొండ భాస్కర్, వేముల నాగరాజు, అలువాల సదాశివుడు, శ్రీహరి, రాజు, పి.విజయ్, భాస్కర్, ఎండి. నయీమ్, డాక్టర్ పోడిశెట్టి, విష్ణువర్దన్, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్ల పంపిణీ

*భూపాలపల్లి, డిసెంబర్ 03, ప్రభాతవార్త*
భూపాలపల్లి పట్టణంలోని సీఎస్ఐ చర్చీ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రిష్మస్ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గిఫ్ట్ ప్యాకెట్‌లను క్రిస్మస్ కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, భూపాలపల్లి జిల్లా మైనార్టీ అధికారి బుర్ర సునిత, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్తహరిబాబు, తహసీల్దార్ ఎండి ఇక్బాల్,



ఫాస్టర్‌లు ధామస్, రాజవీరు, నాయకులు కుర్మిల్ల శ్రీనివాస్, బిబి చారి, ఆకుదారి రాయమల్లు, మేనం తిరుపతి, సెగ్గెం సిద్దూ, కేవి అశోక్ తదితరులు పాల్గోన్నారు.

## నేడు న్యూట్రీషన్ ఫుడ్ గర్భిణీలకు పంపిణీ

*మహదేవపూర్(కాటారం), డిసెంబర్ 20, ప్రభాతవార్త*
మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి, కాళేశ్వరం పిహెచ్‌సీలలో జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు కేసిఆర్ న్యూట్రీషన్ ఫుడ్ గర్భిణీ స్త్రీలకు నేడు పంపిణీ చేయనున్నట్లు హెల్త్ సూపర్‌వైజర్ యండి మాశుభ్ అలీ మంగళవారం తెలిపారు. అదేవిధంగా అంబట్‌పల్లి పిహెచ్‌సీలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వారితో పాటు ఏఎన్ఎం శైలజ, ఆశా వర్కర్ సారక్క, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.






## మండలంలో ఎమ్మెల్యే కందాళ పర్యటన



*నేలకొండపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:*
చెన్నారం గ్రామంకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు నెల్లూరి రామయ్య మృతి సమాచారం తెలిసి శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి మంగళవారం మృతుడి కుటంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన రూ.10వేలు ఆర్దిక సహాయంను అందచేసారు. మంగ్రాజుపల్లి గ్రామంకు చెందిన కొత్తపల్లి కాటయ్య, జిల్ల పుల్లయ్య మంగళవారం మృతి చెందారు. మృతులు కొత్తపల్లి కాటయ్య, జిల్ల పుల్లయ్యల పార్దివ దేహలను ఆయన సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఒక్కో మృతుడి కుటుంబానికి రూ.10 వేలు చొప్పున ఆయన ఆర్దిక సహయంను అందచేసారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఎంపిపి వజ్జ రమ్య, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మంగ్రాజుపల్లి సర్పంచ్ నెల్లూరి అనురాధ, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు,పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి , మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, కొండా కనకప్రసాదు, నంబూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి



*నేలకొండపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:*
ఈ నెల 24వ తేదీ లోపుగా విత్తనాలు కొనుగోలు చేసి నర్సరీలలోని బ్యాగ్‌లలో నాటే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపిడివో కే.జమలారెడ్డి గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆధేశించారు. మంగళవారం బోదులబండ, సుర్దేపల్లి, చెన్నారం గ్రామాలలో జరుగుతున్న నర్సరీల పనులను పరిశీలించారు. సుర్దేపల్లి గ్రామంలోని రోడ్ల ఇరుప్రక్కల మొక్కలు నాటుతున్న పనులను పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం నందు గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో మండల ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, ఈసి శేషగిరిరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తుమ్మల



*తిరుమలాయపాలెం,డిసెంబర్ 20, ప్రభాతవార్త :*
పిండిప్రోలు గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు చామకూరి సురేందర్, నారాయణమ్మ దంపతుల కుమారెనత ఉదయ్‌శ్రీ, అల్లుడు నిరంజన్‌కు ఇటీవల వివాహం జరగగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సురేందర్ నివాసంలో వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట టీఆర్ఎస్ నాయకులు రామ సహాయం నరేష్‌రెడ్డి, సాధు రమేష్‌రెడ్డి, బండి జగదీష్, మూడు వీరన్నబాబు నాయక్, తేజావత్ రాములు, చామకూరి ఉపేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బిజేపిని ఓడించడమే లక్ష్యం

## -సిపిఎం రాష్ట్ర కార్యదర్శి

## తమ్మినేని వీరభద్రం వెల్లడి



నేలకొండపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రం నందు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీని ఓడించడమే తమ లక్ష్యమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వెల్లడించారు. వచ్చే ఎన్నికలలో బిజేపిని ఓడించేందుకు గాను అవసరమైన ప్రణాళికాబద్ధంగా కల్సి వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుంటామని ఆయన చెప్పారు. మంగళవారం నేలకొండపలి ్ల లోని రావెళ్ళ సత్యనారాయణ భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ గుజరాత్ ఎన్నికలలో బిజేపి పార్టీ మతఘర్షణలు, విద్వేషాలను రెచ్చగొట్టి అధికారం దక్కించుకుందని ఆయన అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో ప్రజా సమస్యలను విస్మరించిన బిజేపిని ప్రజలు తిరస్కరించారని ఆయన చెప్పారు. 2024 పార్లమెంట్ ఎన్నికలలో కేంద్రంలో బిజేపిని ఎదుర్కొనేందుకు బిజేపి వ్యతిరేక శక్తులతో కలిసి పని చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన చెప్పారు. గత ఏడాది కాలంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ మతతత్వ బిజేపి విధానాలను వ్యతిరేకిస్తూ సూటిగా బిజేపి పార్టీ పై పోరాటాలు నిర్వహించడం శుభమరిణామమని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు ప్రభుత్వ ఆస్తులను అప్పనంగా కట్టబెడుతోందిని ఆయన ఆరోపించారు. తెలంగాణాలో బిజేపిని అడుగు పెట్టనీయకూడదనే మునుగోడు ఎన్నికల లో టిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చామని ఆయన చెప్పారు. రాబోయే ఎన్నికలలో కూడా అటువంటి ఐక్యత కొనసాగించాలని బిఆర్ఎస్ పార్టీ కోరుకుంటుందని మేము కూడా ఆలోచిస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఉన్న సమస్యలు కూడా పరిష్కారం కావాలని మునుగోడు ఎన్నికల ముందే ముఖ్యమంత్రి కేసిఆర్‌కు మెమోరాండం ఇచ్చామని ఆయన అన్నారు. బిఆర్ఎస్‌తో పొత్తులు కలిసినప్పటికి ప్రజలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే దానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని ఆయన చెప్పారు. ఈ నెల 29,30,31వ తేదీలలో ఖమ్మం నగరం నందు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహసభలు, ర్యాలీలు జరుగుతాయని ఆయన చెప్పారు. ఈ మహసభలకు కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్ హాజరౌతారని ఆయన చెప్పారు. ఈ మహసభలకు రైతులు, వ్యసాయ కార్మికులు, యువకులు, మహిళలు, ప్రజలు, సిపిఎం శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బండి రమేష్, జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, రాయల వెంకటేశ్వరరావు, నేలకొండపలి ్ల మండల కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చా నర్సింహరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మీ, మందడపు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# మండలంలో పర్యటించిన రేగా కాంతారావు

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## పలు కుటుంబాలకు పరామర్శ..ఆర్థిక సాయం అందజేత



కరకగూడెం,ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు విస్తృతంగా పర్యటించారు.మంగళవారం మండలంలోని చొప్పాల, అనంతారం, పద్మాపురం, మోతె,చిరుమళ్ల రాయనపేట, కౌలూరు, కరకగూడెం భట్టుపల్లి, వీరాపురం, కన్నాయిగూడెం,తదితర గ్రామాల్లో పర్యటించి చొప్పాలలో నిర్మాణంలో ఉన్న రెండుపడకల ఇళ్లను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పలుకుటుంబాలను పరామర్శించి,రేగా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు, చొప్పాల,శ్రీరంగాపురం గ్రామాల మధ్య 2 కోట్ల 25 లక్షలతో నిర్మించిన వట్టివాగు వంతెనను పరిశీలించారు,అనంతారం గ్రామంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో 48 లక్షలతో చేస్తున్న మనఊరు మనబడి పనులను పరిశీలించారు.అనంతరం మోతె,వెంకట్రాంపురం గ్రామాల మధ్య పెద్దవాగు పై సుమారు 4 కోట్ల 50 లక్షలతో నిర్మిస్తున్న వంతెనను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని సంబందిత అధికారులకు సూచించారు. కౌలూరు ,కన్నాయిగూడెం,బంగారుగూడెం గ్రామాలలో నిర్మిస్తున్న రెండు పడకల ఇళ్లను పరిశీలించారు.మండలంలో 75 లక్షలు రూపాయలతో మంజూరైన 20 సీసీ రోడ్ల పనులకు శంకు స్థాపనలు చేశారు.దళితబంధు ద్వారా మంజూరైన యూనిట్లను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. యూనిట్లను సద్వినిగించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతీ కార్యకర్త కుటుంబానికి తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు.పేద ప్రజలకు రేగా ఛారిటబుల్ ట్రస్ట్ అండగా నిలుస్తుందని తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని వ్యాఖ్యానించారు. ఎంపీపీ రేగా కాళిక, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల సోమయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అక్కిరెడ్డి వెంకట్‌రెడ్డి,అక్కిరెడ్డి సంజీవ రెడ్డి, ఎంపిటీసీలు, సర్పంచులు, అధికారులు. బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముమ్మరంగా సింగరేణి డే వేడుకలకు ఏర్పాట్లు

## -ముస్తాబవుతున్న భద్రాద్రి స్టేడియం

## -ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు

## -పలు సాంస్కృతిక కార్యక్రమాలు

## -ఏర్పాట్లు పరిశీలించిన ఏరియా జీఎం జి.వెంటేశ్వరరెడ్డి



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్20:

మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం నందు ఈ నెల 23న సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఇప్పటికే మణుగూరు ఏరియా అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏరియా అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా భద్రాద్రి స్టేడియాన్ని సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ప్రత్యేకంగా 24 స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు. భద్రాద్రి స్టేడియం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేస్తున్నారు. అందంగా స్టేడియం తయారు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను మంగళవారం ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, ఏజీఎం(సివిల్) వెంకటేశ్వర్లు, ఈఈ(వర్కుషాపు) శోభన్‌బాబు, ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, సెక్యూరిటీ ఆఫీసర్ ఎండి షబ్బీరుద్దీన్, ఈఈ ప్రవీన్‌కుమార్, అసిస్టెంట్లు స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సత్తుపల్లి రూరల్,
కూసుమంచి, కొణిజర్ల, ఏన్కూర్,
వేంసూరు, ఇల్లందు రూరల్
సంప్రదించాల్సిన చిరునామా
బ్రాంచి మేనేజర్
సెల్ : 8008003384
బ్యూరో చీఫ్
సెల్ : 9059102555